
1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
ఆదివారం | మార్చి 23, 2025 | www.navatelangana.com

ఇసుక అక్రమ రవాణా పై ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశిస్తుంటే.. అవేవి మాకు సంబంధం లేదంటూ రాత్రి ,పగలు తేడా లేకుండా అడ్డగోలుగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. ఇసుక రవాణా పై ప్రశ్నించిన వారిని ,ఫిర్యాదు చేసిన వారిని ఇసుక మాఫియా బెదిరిస్తూ దాడులకు పాల్పడుతోంది. సమాచారం మేరకు ఇసుక రీచ్ లో ఫొటోల కోసం వెళ్లిన విలేకర్లపై సైతం దాడులకు దిగుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అధికార పార్టీ అండదండలు ఉండడంతో ఇసుక రాబంధులు ఇష్టం వచ్చినట్లు చెలరేగుతున్నారని స్థానికులు వాపోతున్నారు.

ఇసుక రాబంధులు





- అధికార పార్టీ అండ... దళారుల దందా
- ప్రశ్నించిన వారిపై, పత్రికా విలేకర్లపై దాడి
- చోద్యం చూస్తున్న అధికారులు

నవతెలంగాణ-వేములపల్లి

మండలంలోని రావులపెంట సమీపంలో పాలేరు వాగు నుండి గత మూడు రోజులుగా అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్నారు. స్థానికంగా ఉన్న కొందరు ఫిర్యాదు చేయడంతో పోలీసులు అక్కడికి చేరుకునే లోపు జారుకుంటున్నారు. ఇటీవల ఆన్‌లైన్లో ఇసుక బుక్ చేసుకున్న వారికి ఇసుక సరఫరా నిలిచిపోయింది. మైనింగ్ రెవెన్యూ అధికారులు ఇష్కరించిన గుర్తించిఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకున్న వారికి ఇసుక సరఫరా చేయడం లేదని వినియోగదారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఆన్‌లైన్లో బుక్ చేసుకున్న వారికి ఇసుక అందివ్వడం లేదని అధిక ధర చెల్లిస్తే ఇసుక పంపిస్తామన్నారని వాపోతున్నారు. ఇసుక అక్రమ రవాణా అరికట్టి ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకున్న వారికి ఇసుక సరఫరా చేయాలని కోరుతున్నారు.



అధికార పార్టీ అండతో అర్ధరాత్రి దందా

మండలంలో పాలేరు, మూసీ వాగుల నుండి అధికార పార్టీ అండదండలు ఉన్నవారు ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. అధికారులు సైతం ఏమి చేయలేక వదిలేస్తున్నారు. వాహనాలను పట్టుకున్నట్లైతే వెంటనే స్థానిక ప్రజాప్రతినిధులు ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. ఎవరైనా ఇసుక రవాణాపై ఫిర్యాదు చేస్తే వారిని బెదిరింపులకు గురిచేస్తున్నారు. స్థానికంగా ఉన్న విలేకరులపై దాడులు చేయడానికి వెనుకాడటం లేదు. దౌర్జన్యాలకు పాల్పడుతున్న ఇసుక మాఫియా పై చర్య తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

అడకత్తెరలో పోలీసులు

ఇసుక అక్రమ రవాణాను అరికట్టడంలో 'అడకత్తెరలో పోక చెక్కల' మారింది పోలీసుల పరిస్థితి. స్థానికులు అందించిన సమాచారం మేరకు ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వాహనాలను పట్టుకుంటే అధికార పార్టీ వారి నుండి ఒత్తిడి వస్తున్నట్లు సమాచారం. దీంతో చేసేదేమీ లేక వాహనాలకు ఎలాంటి కేసులు లేకుండా వదిలివేయాల్సి వస్తుంది. 'కరవమంటే కప్పకు కోపం విడవమంటే పాముకు కోపంలా 'మారింది స్థానిక పోలీసుల పరిస్థితి. ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని ఒక గ్రూపు ఒత్తిడి తెస్తుంటే పట్టుకున్న వాహనాలను వదిలిపెట్టాలని మరొక గ్రూపు నుంచి పోలీస్ వ్యవస్థ పై ఒత్తిడి తెస్తున్నారు. దీంతో స్థానికంగా పనిచేస్తున్న పోలీసు అధికారులకు ఇసుక రవాణా తలనొప్పిగా మారింది. ఉన్నత అధికారులు దృష్టి సారించి రెవెన్యూ మైనింగ్ పోలీస్ సమన్వయంగా ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని ఆన్‌లైన్ వ్యవస్థ అందుబాటులోకి తెచ్చి వినియోగదారులకు ఇసుక అందివ్వాలని పలువురు కోరుతున్నారు.

నాలుగు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

మండలంలోని పాలేరు వాగు నుండి ఇసుక అక్రమంగా తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను పోలీసులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని రావులపెంట సమీపంలో పాలేరు వాగులో ఇసుక లోడ్ చేస్తున్న వాహనాలను స్థానిక పోలీసులు సమాచారం మేరకు పట్టుకున్నారు. ట్రాక్టర్లకు అనుమతులు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నారు.



ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు :ఎస్సై డి.వెంకటేశర్లు

అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేసినవారిని పట్టుకుని కఠిన చర్యలు తీసుకుంటున్నాం. అనుమతి లేని ట్రాకర్లను స్వాధీనం చేసుకోని కేసులు నమోదు చేస్తున్నాం.

విలేకర్లపై దాడికి యత్నం పోలీసులకు ఫిర్యాదు

విలేకర్లపై ఇసుక రాబంధులు దాడికి యత్నంచిన సంఘటన మండలంలోని రావులపెంట సమీపంలో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని రావులపెంట సమీపంలోని పాలేరు వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా స్థానికుల ఫిర్యాదు మేరకు పోలీసులు అక్కడికి చేరుకొని స్వాధీనం చేసుకున్నారు. అదే సమయంలో మండలంలో అసైన్మెంట్లో భాగంగా వెళ్తున్న విలేకరులు ఫొటోలను తీశారు. అదే సమయంలో అక్కడ ఉన్న ఇసుక మాఫియా ఓ పత్రిక విలేకరిపై దుర్భాషలాడుతూ దాడికి యత్నించారు. 'పోలీసులే పట్టుకోవడం లేదు మీరెందుకురా వస్తున్నారు' అంటూ బ్లాక్ మెయిల్ చేస్తూ బెదిరింపులకు పాల్పడ్డారు. మీ అంతు చూస్తాం అంటూ హెచ్చరించారు. ఈ విషయమై స్థానిక ఎస్సై డి వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేశారు. విచారణ జరిపి దాడికి ప్రయత్నించిన వారిపై చర్య తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

ఫ్లై ఓవర్‌లను వెంటనే నిర్మించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పాదయాత్ర



నవతెలంగాణ-మిర్యాలగూడ

నార్కట్‌పల్లి -అద్దంకి రహదారిపై మిర్యాలగూడ బైపాస్‌లో ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటిరంగారెడ్డి కోరారు. ఫ్లైఓవర్‌లు నిర్మించాలని కోరుతూ బైపాస్‌లో సీ పీ ఐ(ఎం)ఆధ్వర్యంలో శనివారం పాదయాత్ర నిర్వహించారు. బైపాస్ లోని వై జంక్షన్ వద్ద నుంచి నందిపాడు చౌరస్తా మీదుగా టాకా రోడ్డు పొట్టి శ్రీరాములు చౌరస్తా, రాజీవ్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర జరుగుతున్న సమయంలో ప్రజలు స్వచ్ఛందంగా పాదయాత్రకు మద్దతు తెలిపారు. ఫ్లైఓవర్ బ్రిడ్జిలను నిర్మించాలని, ప్రజల ప్రాణాలను కాపాడాలని నినాదాలు చేస్తుండగా ప్రజల నుండి మంచి స్పందన వచ్చింది. ఈ పాదయాత్రను ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రారంభించారు. సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కార్యాలయంలోని డీఏఓ కు వినతిపత్రం ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ బైపాస్ రోడ్డులో ఫ్లైఓవర్ బ్రిడ్జిలు లేకపోవడం వల్ల నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. దీనివల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోయారని ఎంతోమంది శాశ్వత అంగవైకల్యం అయ్యారని తెలిపారు. వై జంక్షన్ నందిపాడు చౌరస్తా రవీంద్ర నగర్ క్రాస్ రోడ్ చింతపల్లి బైపాస్ ఈదులు కూడా వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు లేకపోవడం వల్ల అతివేగంగా వచ్చే వాహనాల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. ప్రమాదాలను అరికట్టేందుకు ప్రస్తుత ప్రభుత్వం నాలుగు ఫ్లైఓవర్లు బ్రిడ్జిల నిర్మిస్తామని గత ఆరు నెలల క్రితం సంబంధిత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేత శంకుస్థాపన భూమి పూజ చేయించారని తెలిపారు. భూమి పూజ జరిగే ఆరు నెలలు దాటినా ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని, నిత్యం ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. అయినా ప్రభుత్వం నుండి స్పందన కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్లైఓవర్ బ్రిడ్జిలను వెంటనే నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీరాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, సత్యనారాయణ రావు,గాదె పద్మ జిల్లా నాయకులు రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, రాగిరెడ్డి మంగా రెడ్డి, పాదూరీ శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, రేమిడల పరుశు రాములు, పి. వరలక్ష్మి, చౌగాని సీతారాములు, ఆయూబ్, ఎండి అంజాద్,అరుణ, దేశిరం నాయక్, రాంచంద్రు, కోటి రెడ్డి, దయానంద, గోవర్దనా, ఊర్మిల, మున్ని, కౌసల్య రాంరెడ్డి, కృపాకర్ రెడ్డి, వాడపల్లి రమేష్, మాధవ రెడ్డి,కోన్ రెడ్డి వెంకట్ రెడ్డి, బీబమ్మ, సూర్యం,చౌగాని బిక్షం, లింగయ్య, రామకృష్ణ, క్రాంతి, జగన్ నాయక్,సాంబ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మిర్చి రైతులకు క్వింటాకు రూ.25 వేల మద్దతు ధర కల్పించాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-పెద్దవూర

ఆరుగాలం కష్టపడి పండించిన మిర్చి రైతులకు కనీస మద్దతు ధర 25 వేలు నిర్ణయించి ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం ఆ పార్టీ బృందం పోరుబాటలో భాగంగా కొత్తగూడెం లోని మిర్చి రైతులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్చికి సరైన ధరలు లేకపోవడంతో ఒక్కొక్క రైతు ఎకరాకు రెండు లక్షలు రూపాయలు నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం మిర్చికి ధర బాగుందని రైతులు ఒక పెద్దవూరు మండలంలోని 7,500 వేల ఎకరాల లలో మిర్చి సాగు చేశారని, ఎకరాకు రెండు లక్షల 20 వేల వరకు పెట్టుబడి ఖర్చు చేసి మిర్చి పండించారని తెలిపారు. ఇప్పుడు క్వింటాకు 10 నుంచి 12 వేలు ధర మాత్రమే వస్తుందని అన్నారు. ఒక్కొక్క రైతు ఎకరాకు రెండు లక్షల రూపాయలు నష్టపోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. పండించిన మిర్చికి కూలీలకు ఇచ్చే కూలీ కూడా సరిపోవడం లేదని గొంగడి పుష్పలత శ్రీనివాస్ రెడ్డి రైతు అంటున్నారంటే రైతాంగం ఎంత ఇబ్బందుల్లో అర్థమవుతుందని అన్నారు. ప్రజా పాలన ఇందిరామరాజ్యం రైతు సంక్షేమమే మా ధ్యేయమని గొప్పలు చెప్పే రేవంత్ రెడ్డి సర్కార్ మిర్చి రైతులు అన్నమో రామచంద్రని అల్లాడుతుంటే కనీసం పట్టించుకునే పాపాన పోలేదని అన్నారు. ఇప్పటికైనా మిర్చి రైతులకు 25 వేల కనీసం మద్దతు ధర ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలకు రైతాంగం సిద్ధం కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య, మండల నాయకులు ఎస్ కె బషీర్, చిరు నాగర్జున, దొరపల్లి మల్లయ్య తరి రామకృష్ణ, పరమేష్‌లి తదితరులు పాల్గొన్నారు.



పదోతరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-హలియా

పదో తరగతి పరీక్షల లో భాగంగా మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,ఎస్పీ శరత్‌చంద్రపవార్, మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ కేంద్రంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు, శనివారం పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలు అన్నింటిని ఎంఈఓ , చీఫ్ సూపరింటెండెంట్ ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద భద్రతను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. కలెక్టర్ వెంట మిర్యాలగూడ మిర్యాలగూడ డీఎస్పీ, హాలియా సీఐ, ఎస్ఐ ఉన్నారు.

24న తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష

- సీపీఐ(కం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున



నవతెలంగాణ-క్లాక్‌టవర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానలను అమలు చేయాలని ఈనెల 24న నల్గొండ తహసీల్దార్ కార్యాలయాల వద్ద రిలే దీక్ష, 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహా ధర్నా జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు. ఆ పార్టీ నల్గొండ మండల కమిటీ సమావేశం బొల్లు రవీందర్ అధ్యక్షతన ఎర్రయ్య హాలులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజల సమస్యేలు తీవ్రంగా ఉన్నాయని ప్రభుత్వం అధికారులు వైపున ఇలాంటి పారిష్కారం లేదనో విమర్శించారు.ప్రభుప్రకటించిన 6 గ్యారంటీలకు బడ్జెట్ లో కేటాయిపులు లేవని విమర్శించారు. రైతంగానికి సన్నాలకు బోనస్ ఇంతవరకు వేయలేదన్నారు. రైతు రుణ మాఫీ కాలేదని, రైతు భరోసా కూడా రాలేదని అన్నారు. నిరుపేదలకు ఇస్తామన్నా ఉపాధి హామీ ఆత్మీయ భరోసా అర్హులైన అందరికి అందించాల్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండా అనురాధ, నల్గొండ మండల కార్యదర్శి నాలుపరాజు సైదులు ,మండల కమిటీ సభ్యులు పోలె సత్యనారాయణ, కొండా వెంకన్న ,జిల్లా అంజయ్య,గోలి నర్సింహ, ఏపూరి జానయ్య, కట్ట అంజయ్య, సైదులు, కండె యాదగిరి , తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ -పెద్దవూర



మండలం లోని కోమటికుంటర్ తండా, పులిచర్ల గ్రామపంచాయతీలలో ఏన్ఆర్జీ ఎస్ నిధుల ద్వారా13 లక్షల రూపాయలు, సిఆర్ఆర్ నిధుల ద్వారా 22 లక్షల రూపాయలతో రోడ్డు పనులను మాజీ జిల్లా పరిషత్ వైస్ ఛైర్మెన్ కర్నాటి లింగారెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గడ్డంపల్లి వినయ్ రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్ గుండెబోయిన లక్ష్మయ్య యాదవ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు ముని లాల్,మాజీ సర్పంచ్లు బిచ్చునాయక్,శంకర్ నాయక్, మాజీ ఎంపీటీసీ బాలాజీ నాయక్, కాంట్రాక్ట్ ఉపేందర్ రెడ్డి, హనుము,శంకర్,నాను బావోజీ, కిషన్, ఇంద్రకంటి వెంకట్ రెడ్డి, సత్యం ఆంజనేయులు గణేష్ అంజి కొండలు రామలింగం వెంకట్ ముత్యం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అద్దంకి శ్రీను మాడుగుల సైదయ్య శంకర్ నాగరాజు శివరాజు శ్రీను నాయక్ లాలా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

నవ తెలంగాణ -కేతపల్లి

గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుత్తా మంజుల అన్నారు. శనివారం మండలంలోని అన్ని గ్రామాలకు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వాటా దనంతో మంజూరైన 85 లక్ష లతో సీసీ రోడ్లకు ఆమె శంకుస్థాపన చేశారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జటంగి వెంకట నరసయ్య యాదవ్ ,మాజీ ఎంపిటిసి బొజ్జసుందర్, ఎడ్ల సంధ్య , నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్ కే లతీఫ్ గుత్తా మాధవరెడ్డి , వివిధ గ్రామాల నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-మిర్యాలగూడ



సమస్యలను పరిష్కరించాలని అసంఘటిత రంగ కార్మికులు ఆందోళనకు సిద్ధం కాగా ప్రభుత్వం పోలీసులతో నాయకులను ముందస్తు చేయడాన్ని నిరసిస్తూ సీఐటీయూ నాయకులు శనివారం పట్టణంలోని సాగర్ రోడ్డులో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా హమాలీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం కార్మికులు ఆందోళన చేసేందుకు వెళుతున్న నాయకులను చేయడం సరైనది కాదన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అణిచివేసేందుకు ప్రభుత్వం చూస్తుందని ఆరోపించారు. వెంటనే అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గుణగంటి రామచంద్ర, దానం గాలయ్య, వల్లపు రావు పాల్గొన్నారు.

వాసవి వనిత క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-నకిరేకల్



వాసవి వనిత క్లబ్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షురాలుగా కందగట్ల శ్వేత, ఉపాధ్యక్షురాలుగా కొండ్లే శైలజ, ప్రధాన కార్యదర్శిగా రేపాల పరిమళ, కోశాధికారిగా పబ్బతి స్వాతి ఎన్నికైనట్లు వనిత చార్టర్ ప్రెసిడెంట్ బ్రహ్మ దేవర పద్మావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దేవరశెట్టి సత్యనారాయణ, జోన్ చైర్మన్ గుండా నరేందర్, వాసవి కపుల్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు కంధగట్ల బాలాజీ, వాసవి కపుల్స్ క్లబ్ కోశాధికారి బ్రహ్మదేవర వేణు పాల్గొన్నారు.

మే12న సాగర్ రానున్న మిస్ వరల్డ్ కాంపిటేటర్స్

- కలెక్టర్ ఎస్పీ లతో కలిసి రివ్యూ నిర్వహించిన టూరిజం ఎండి



నవతెలంగా-నాగర్జునసాగర్

మే నెల లో హైదరాబాదులో నిర్వహించనున్న మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొనే పోటీదారులు నాగార్జునసాగర్ ను మే 12వ తేదీన సందర్శించనున్నారని తెలంగాణ టూరిజం కార్పొరేషన్ ఎండి ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాట్ల నిమిత్తమై శనివారం నాడు నాగార్జునసాగర్ లోని బుద్ధ వనంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవర్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. అంతకుముందు నాగార్జునసాగర్ లోని విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్న టూరిజం ఎండి ప్రకాష్ రెడ్డికి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఎస్పీ శరచంద్ర పవార్ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం రూ.5కోట్లతో ఆధునీకరిస్తున్న విజయ విహార్ నిర్మాణ పనులను కలెక్టర్ ఎస్పీ లతో కలిసి ఆయన పరిశీలించారు.సమీక్షా సమావేశం అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మే నెలలో నిర్వహించనున్న ప్రపంచ సుందరి పోటీల సందర్భంగా పోటీలలో పాల్గొనే వివిధ దేశాలకు చెందిన పోటీదారులు బుద్ధ వనాన్ని సందర్శించే అవకాశాలు ఉన్నాయని, అందువల్ల ఇక్కడ ఏర్పాట్ల నిమిత్తం సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. వారు బుద్ధవనం తోపాటు,విజయ విహార్, నాగార్జునసాగర్ డ్యాం ను సందర్శించే అవకాశం ఉందని అన్నారు. వివిధ దేశాల నుండి వచ్చిన వారందరికీ బుద్ధవనాన్ని ఒక పర్యాటక ప్రాంతంగా,ధ్యాన కేంద్రంగా చూపించడంతోపాటు, ప్రపంచవ్యాప్తంగా బుద్ధవనం ప్రాముఖ్యతను చాటి చెప్పే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొని ఇక్కడికి సందర్శనకు వచ్చే వారికి గద్వాల, పోచంపల్లి చీరల ప్రాముఖ్యత, తెలంగాణ టూరిజం ,చేతివృత్తులు, కలంకారీలు, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేసే విధంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మే 7 నుండి 31 వరకు హైదరాబాదులో మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయని, మే 12న బుద్ధపూర్ణిమ సందర్భంగా నాగార్జునసాగర్ వద్ద ఉన్న బుద్ధవనం లో నిర్వహించే కార్యక్రమాలతో పాటు మెడిటేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొన్న వారు రానున్నట్లు తెలిపారు. సుమారు 140 దేశాల నుంచి 140 మంది ప్రపంచ సుందరి పోటీలలో పోటీదారులు పాల్గొంటున్నారని, ఇందులో ఆసియా ఖండం నుంచి సుమారు 30 మంది పాల్గొంటున్నట్లు ఆయన వెల్లడించారు .మే 12 న బుద్ధపూర్ణిమ సందర్భంగా వీరు 140 మంది లేదా ఆసియా ఖండానికి చెందిన 30 మంది ఇక్కడికి వచ్చే అవకాశం ఉందని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. మే 12 న వీరు హైదరాబాద్ నుండి బయలుదేరి విజయ విహార్ చేరుకొని బుద్ధవనాన్ని సందర్శిస్తారని, బుద్ధ వనంలో బుద్ధ చరితవనం సందర్శన తర్వాత మహా స్తూపాన్ని సందర్శించి మహా స్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో ధ్యానం చేస్తారని చెప్పారు. ఈ సందర్భంగా వారికి ఘన స్వాగతం పలికేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని, కళాకారులతో స్వాగత కార్యక్రమం, డ్రోన్ షో వంటివి ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని, ఇందుకు సమగ్రంగా ప్రణాళిక రూపొందించాలని కోరారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఈ సందర్శన కార్యక్రమాలకు ఇన్‌చార్జిగా ఉంటారని తెలిపారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ బుద్ధ వనం సందర్శించే ప్రపంచ సుందరి పోటీదారులందరికి పూర్తిస్థాయిలో భద్రత కల్పిస్తామని, ఆరోజు బుద్ధ వనం వచ్చే వారికి పాసులను జారీ చేయడంతో పాటు, పోలీస్ సెక్యూరిటీని, అంబులెన్స్ సౌకర్యాలు ఏర్పాటు చెయ్యనున్నట్లుగా తెలిపారు. అనంతరం ఎండి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్ పి శరచంద్ర పవార్ బుద్ధ చరిత వనం, బోటింగ్ పాయింట్, నాగార్జునసాగర్ డ్యాం, తదితరాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ ఏ ఎస్ పి మౌనిక, బుద్ధ వనం ఓఎస్డి సుదాన్ రెడ్డి, బుద్ధవనం కన్సల్టెంట్ శివ నాగిరెడ్డి , టూరిజం జనరల్ మేనేజర్లు సూర్యప్రకాష్,ఇబ్రహీం, మిర్యాలగూడ డి. ఎస్. పి రాజశేఖర్ రాజు, సాగర్ సిఐ బిసన్న, టూరిజం ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక అటవీశాఖ అధికారి సంగీత, పెద్దవూర ఇన్చార్జి తాసిల్దార్ మల్లికార్జున, సాగర్ పెద్దవూర ఎస్ ఐ లు సంపత్ గౌడ్, వీరబాబు, పెద్దవూర రెవెన్యూ ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి ల తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

అజహరుద్దీన్‌కు డాక్టరేట్ ప్రదానం

నవతెలంగాణ-చివ్వెంల



మండలపరిధిలోని వల్లభాపురం గ్రామానికి చెందిన అజహారుద్దీన్‌కు ఉస్మానియా యూనివర్సిటీ వారు డాక్టరేట్ అవార్డు ప్రదానం చేశారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశీం పర్యవేక్షణలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులు పొందిన తెలంగాణ రచనలు, వస్తురూప వైవిధ్యం అనే అంశంపై పరిశోదన చేసినందుకు డాక్టరేట్‌ను అందించినట్లు అజహారుద్దీన్ శనివారం తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని మైనార్టీ గురుకుల కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అజహారుద్దీన్‌కు డాక్టరెట్ గౌరవం దక్కడం పట్ల బంధు మిత్రులతో పాటు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-హుజూర్ నగర్



పట్టణ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శనివారం కలెక్టర్ తేజస్ నం దనాలను కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. లారీ ఓనర్స్, ఆ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. అర్హులైన కార్మికులందరికీ ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి ఇంద్రారెడ్డి, ఉపాధ్యక్షుడు ఆర్ శ్రీనివాస్, కే సత్యనారాయణ పాల్గొన్నారు.

రుచులతో కళకళలాడుతున్న హాలిమ్, హరిస్ సెంటర్లు

- హాలిమ్‌కు పెరుగుతున్న క్రేజ్
- రంజాన్ ప్రభావంతో వెలుగొందుతున్న మార్కెట్లు

నవతెలంగాణ-సూర్యాపేట



రంజాన్ మాసం పురస్కరించుకుని జిల్లాలో అనేక ప్రాంతాల్లో హరిస్,హాలిమ్ సెంటర్లు ఏర్పడ్డాయి. రంజాన్ సమయంలో ముస్లిం సమాజం ఉపవాస దీక్ష పాటిస్తూ సాయంత్రం ప్రార్థన అనంతరం ఇఫ్తార్ ఆహారాన్ని తీసుకుంటారు.జిల్లాలో ముఖ్యంగా ముస్లిం సంఘాలు, సామాజిక సేవా సంస్థలు,కొందరు రాజకీయ నాయకులు, యువకుల గ్రూపులు కలిసి హరిస్ సెంటర్లను నిర్వహించారు. సూర్యాపేట పట్టణంతో పాటు కోదాడ, హుజూర్ నగర్, తుంగతుర్తి, ఇతర ప్రధాన పట్టణ ప్రాంతాల్లో వీటి ఏర్పాట్లు జరిగాయి. రంజాన్ మాసం ప్రారంభమైనప్పటి నుంచి జిల్లా హాలిమ్, హరిస్ సెంటర్లతో కళకళలాడుతోంది. ఉపవాస దీక్షలో ఉన్నవారు సాయంత్రం ఇఫ్తార్ సమయంలో హాలిమ్, హరిస్ వంటి ప్రత్యేక వంటకాలను ఆస్వాదించేందుకు ఆసక్తి చూపుతున్నారు. పలు ప్రాంతాల్లో హాలిమ్, హరిస్ వ్యాపారంలో ఉత్సాహం నెలకొంది. చిన్న స్టాళ్ల నుంచి పెద్ద హోటళ్ల వరకు ప్రత్యేకంగా రంజాన్ వంటకాలను అందుబాటులో ఉంచుతున్నాయి. ఈ సెంటర్ల వద్ద రోజూ భారీ సంఖ్యలో ప్రజలు గుమికూడుతున్నారు.ప్రధానంగా హాలిమ్ కోసం అధిక డిమాండ్ నెలకొంది. హైదరాబాద్‌లో ప్రసిద్ధి చెందిన హాలిమ్, ఇప్పుడు సూర్యాపేట సహా అనేక పట్టణాల్లో విశేష ఆదరణ పొందుతోంది. మటన్, గోధుమలతో తయారయ్యే ఈ వంటకం రుచితో పాటు శక్తిని కూడా అందిస్తుంది. వ్యాపారులు రాత్రి పొద్దుపోయిన వరకూ అమ్మకాలు నిర్వహిస్తూ మంచి లాభాలను గడిస్తున్నారు.

రంజాన్ మాసంలో నోరూరిస్తున్న మసాలా రుచులు...

భగభగమండే భట్టీలు.. గరం గరం హరిస్, హలీమ్.. నోరూరించే చికెన్ కబాబ్.. తియ్యని ఖీర్, 'ఖుర్బానీ కా మీఠ' రుచులు రంజాన్ మాసం వచ్చిందంటే.. విభిన్న వంటకాలు పట్టణాలలో దర్శనమిస్తాయి. మసాలా వాసనలు గుమ్మని వెదజల్లుతూ.. రోడ్డుపై వెళ్తున్న భోజనప్రియుల్ని ఆకర్షిస్తాయి. ముస్లింల ఉపవాసదీక్షలు, ప్రత్యేక ప్రార్థనలతోపాటు సంప్రదాయ వంటకం హలీమ్,హరిస్ లు గుర్తుకొస్తాయి. రోడ్డు పక్కనే ఉన్న రెస్టారెంట్లలో విభిన్న రకాల మసాలా రుచులు దర్శనమిస్తాయి. ఒకప్పుడు కేవలం భాగ్యనగరానికే పరిమితమైన హలీమ్... ఇప్పుడు ప్రధాన ప్రాంతాలకు విస్తరించింది. రంజాన్ రుచులు నగరవాసుల మనసు దోచుకుంటున్నాయి. చికెన్ కబాబ్, పాయా రోటీ, డబుల్ కా మీఠా, ఖుర్బానీ కా మీఠా, ధమ్ కీ బిర్యానీ, మలై కబాబ్, చికెన్ 65, ఖీర్, మటన్ బిర్యానీ లాంటి.. అనేక వెరైటీలు తయారు చేస్తున్నారు.ఇప్పటికే జిల్లా కేంద్రంలో మజీద్ లు కళకళ లాడుతున్నాయి. అదేవిధంగా పట్టణంలోని పలు సెంటర్లలో హలీమ్, హరిస్ సెంటర్లు వెలిశాయి.

హాలిమ్‌కు పెరుగుతున్న క్రేజ్...

హైదరాబాద్‌కు ప్రత్యేకతను తీసుకువచ్చిన హాలిమ్ ఇప్పుడు చిన్న పట్టణాల్లోనూ విస్తరిస్తోంది. సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, తుంగతుర్తి వంటి ప్రధాన కేంద్రాల్లోని రెస్టారెంట్లు, తాత్కాలిక స్టాళ్లు హాలిమ్ తయారీలో పోటీ పడుతున్నాయి. మటన్, గోధుమ, ప్రత్యేకమైన మసాలాలతో తయారయ్యే ఈ వంటకం రుచితో పాటు ఆరోగ్యానికి మంచిదని భావిస్తారు.ఈ సంవత్సరం హాలిమ్ పట్టణంలో ఒక్కక్క సెంటర్ లలో ధరలలో వ్యత్యాసాలు ఉన్నాయి. ఒక బాక్స్ రూ.150 నుంచి రూ. 200 వరకు ఉండగా,హరిస్ మాత్రం 100 నుండి 120 వరకు ఉంది. నైట్ మార్కెట్లలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హాలిమ్ సెంటర్ల వద్ద ప్రజలు పెద్దసంఖ్యలో గుమిగూడుతున్నారు.హాలిమ్ ప్రాచుర్యం పొందకముందు ముస్లింల ఇఫ్తార్ మెనూలో హరిస్ ముఖ్యమైన వంటకం. ఇది సాంప్రదాయంగా మటన్, చికెన్, గోధుమలతో తయారవుతుంది. హరిస్ తయారీ కొంత సమయం పట్టినా, దీని రుచి ముస్లిం వర్గాలను మాత్రమే కాకుండా ఇతర వర్గాలను కూడా ఆకర్షిస్తోంది.సూర్యాపేటలో పలు ప్రాంతాల్లో హరిస్ ప్రత్యేకంగా తయారు చేసి ఇఫ్తార్ భోజనంగా ప్రజలకు అందిస్తున్నారు. ముఖ్యంగా పేదల కోసం కొందరు సేవా సంస్థలు ఉచితంగా హరిస్ పంపిణీ చేస్తున్నారు. రంజాన్ నెల ప్రారంభమైనప్పటి నుంచి రోజూ వందలాది మందికి హరిస్ అందజేస్తున్నారు.

సెంటర్ల ఆవిర్భావం, జనాల స్పందన

రంజాన్ నెలలో వీటి డిమాండ్ పెరుగుతుందని ముందుగా అంచనా వేసిన వ్యాపారులు, హోటళ్లు ప్రత్యేకంగా స్టాళ్లు ఏర్పాటు చేశారు. కొంతమంది యువకులు స్నేహితులతో కలిసి తాత్కాలిక హాలిమ్ సెంటర్లు ప్రారంభించి మంచి ఆదాయం సంపాదిస్తున్నారు.ఈ వంటకాలను మాత్రమే కాకుండా, వాటితో పాటు ఫ్రూట్ జ్యూసులు, ఖజూర్లు, సమోసాలు వంటి ఇతర ఇఫ్తార్ ప్రత్యేకతలను కూడా అందుబాటులో ఉంచుతున్నారు. రాత్రి సమయాల్లో వీటికి విపరీతమైన ఆదరణ కనిపిస్తోంది.

రంజాన్ ప్రభావంతో వెలుగొందుతున్న మార్కెట్

రంజాన్ సమయంలో ఈ హాలిమ్, హరిస్ సెంటర్లు ప్రజలకు కొత్త ఊపును తెచ్చాయి. ఉపవాసం ముగిసిన తర్వాత శరీరానికి అవసరమైన శక్తిని అందించేందుకు వీటిని ప్రత్యేకంగా తింటారు. అంతేకాకుండా, ఇతర మతాలవారు కూడా వీటిని ఆస్వాదించేందుకు ఆసక్తిగా వస్తున్నారు. ఈ సెంటర్ల వృద్ధితో చిన్న వ్యాపారులు, కూలీలు, రాత్రివేళ వ్యాపారాలు చేసేవారికి ఉపాధి అవకాశాలు పెరిగాయి.రంజాన్ ప్రభావంతో జిల్లాలో హాలిమ్, హరిస్ సెంటర్ల పెరుగుదల జిల్లా వ్యాప్తంగా ఆర్థిక, సామాజికంగా చైతన్యాన్ని తీసుకువచ్చింది. వీటిని ఆస్వాదించేందుకు ఇతర మతాలవారు కూడా ఆసక్తి చూపుతుండడం విశేషం. రంజాన్ ముగిసే వరకు హాలిమ్, హరిస్ విక్రయాలు మరింత ఊపందుకునే అవకాశముందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు.

అసారర్ మండి లో హాలిమ్ 99, హరిస్ 49.

జిల్లా కేంద్రంలోని వసుంధర షాపింగ్ మాల్ సమీపంలో ఉన్న అసారర్ మండి లో ముస్లిం ఉపవాస దీక్షలు చేసే వారి కోసం ప్రత్యేక ఆఫర్ పెట్టారు.ఇందులో భాగంగా హాలిమ్ ఒక బాక్స్ 99, హరిస్ ఒక బాక్స్ 49 రూపాయలకే అందజేయడం జరుగుతుందని నిర్వహకులు తెలిపారు. ఈ ఆఫర్ చివరి వారం రోజులు కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అస్సారర్ కోరారు.

దామోదర్ రెడ్డి హయాంలోనే పేట మార్కెట్ అభివృద్ధి

- ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ వేణారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



రాష్ట్రంలో రెండో అతిపెద్ద వ్యవసాయ మార్కెట్‌గా పేరుగాంచిన మార్కెట్‌ను ట్రాఫిక్‌కు దూరంగా ప్రజలకు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఏర్పాటు చేసిన ఘనత మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి దే అని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లు అన్నారు. శనివారం స్థానిక మార్కెట్ ఆవరణలోని శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో వారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఉన్న మార్కెట్లో రైతులు, అన్ని వర్గాల అభివృద్ధికి తోడ్పడుతామని పేర్కొన్నారు. నాడు ఊరికి దూరం ఉన్న మార్కెట్ నేడు అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనాలు చేకూరుస్తూ ఫలితాలను అందిస్తుందన్నారు. విశాలమైన స్థలంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ను ఏర్పాటు చేసిన ఘనత దామోదర్ రెడ్డి దే అన్నారు.విశాలమైన మార్కెట్లో వ్యాపారులు కనకదుర్గమ్మ ఆలయాన్ని నిర్మించుకొని నిత్య పూజలు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ప్రశాంత వాతావరణంలో రైతులకు, వ్యాపారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మార్కెట్ను సజావుగా నడుపుకుందామని పేర్కొన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ని, మార్కెట్ డైరెక్టర్లను శ్రీ కనకదుర్గ ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీను, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కెక్కిరేణి శ్రీనివాస్, ఆలయ కమిటీ అధ్యక్షు ఉప్పల సత్యనారాయణ, కార్యదర్శి మిర్యాల కొండల్ రావు, ఉపాధ్యక్షులు టీవీ సాగర్, చల్ల సత్యనారాయణ, కందిమల్ల సత్యనారాయణ, ముప్పారపు బాబురావు, మాడుగుల నవీన్‌లతో పాటు మార్కెట్ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకే టాలెంట్ ఉత్సవ్

- పాఠశాల కరస్పాండెంట్ ఆర్. ప్రకాష్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకే సిటీ ఎలైట్ హై స్కూల్ లో టాలెంట్ ఉత్సవ్ నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ ఆర్. ప్రకాష్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక సిటీ ఎలైట్ హైస్కూల్లో మొదటి వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన టాలెంట్ ఉత్సవ్ లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్క విద్యార్థిలో ఏదో ఒక టాలెంట్ ఉంటుందని దాన్ని బయట వెలికి తీసేందుకు సరైన వేదిక ఉండదని అలాంటి వేదికను టాలెంట్ ఉత్సవ్ పేరుతో సిటీ ఎలైట్ స్కూల్ కల్పించిందన్నారు. ఈ టాలెంట్ ఉత్సవంలో విద్యార్థులు నాటికలు, డాన్సులు, మిమిక్రీ, సంగీత వాయిద్యాల ప్లేయింగ్ వంటి వాటిల్లో ఏవరికి వారు తమ ప్రతిభను ప్రదర్శించారని తెలిపారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్, సిటీ హై స్కూల్ ప్రిన్సిపల్ మురళి, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నాయకుల అరెస్టు సరికాదు

నవతెలంగాణ-తిరుమలగిరి



సీపీఐ(ఎం) నాయకులు అరెస్టు చేయడానికి గల కారణాలు ఏంటో చెప్పాలని , ఏ కారణం లేకుండా సీపీఐ(ఎం) నాయకులను అరెస్టు చేయడం సరైనది కాదని ఆ పార్టీ మండల నాయకుడు కడెం లింగయ్య అన్నారు. శనివారం ఉదయాన్నే పోలీసులు తన ఇంటికి వచ్చి పోలీస్ స్టేషన్లో ఎస్ఐ, సిఐ మిమ్మల్ని రమ్మంటున్నారని మీరు రోజు ఫొటో దిగాలని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. సీపీఐ(ఎం) ఎలాంటి కార్యక్రమాలు లేకుండా ఆందోళన కార్యక్రమాలు చేయకుండా ప్రజా సమస్యలు పరిష్కరించడం కోసం గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఎదుర్కొన్నటువంటి సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవటం కోసమే ప్రయత్నం చేస్తున్నారు. పోలీస్‌లు ప్రస్తుత ప్రభుత్వం మెప్పు పొందడం కోసమే రోజు ఉదయాన్నే తీసుకుపోయి ఫొటోలు దింపియడం మా పేర్లు రాసుకొని సంతకాలు చేయించుకోవడం ఇది సరైనది కాదన్నారు. ప్రజలను మోసం చేసే వాళ్ళు ప్రజా సొమ్మును దుర్వినియోగం చేసేవారు బయట తిరుగుతుంటే ప్రజా సమస్యల కోసం పనిచేస్తున్నటువంటి నాయకులను అరెస్టు చేయడం ఇది ఎంతవరకు సమంజసమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు కడారి లింగయ్య, సిఐటియు మండల అధ్యక్షులు పానుగంటి శీను, సీఐటీయూ మండల నాయకులు దాసరి ప్రకాశం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పడమటిరెడ్డి నాగేష, నాయకులు నీర్మాలా యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

మోతే : అసంఘటిత కార్మికుల సమస్యలను పరిశీలించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాదులో కార్యక్రమంలో ఉండగా మండల కన్వీనర్ దోసపాటి శ్రీనివాసును నిన్న హైదరాబాదులో కార్యక్రమము ఉన్నది అని చెప్పిన పోలీసులు శనివారం ఇంటికి వచ్చి తీసుకుపోయి అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు.

నూతనకల్ : అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యమని వామపక్షాల నాయకులు సీపీఐ(ఎం) మండల నాయకులు బొజ్జ శ్రీను అన్నారు. శనివారం ప్రజా సమస్యల పరిష్కారం కోసం వామపక్షాలు చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి ముందు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలని ఆపలేరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముందస్తు అరెస్ట్ అయిన వారిలో నాయకులు బత్తుల తిరుమలేష్, సీపీఐ ఎమ్మెల్యే ఉప్పుల సైదులు తదితరులు ఉన్నారు.

హుజూర్‌నగర్ టౌన్: కార్మికుల అక్రమ అరెస్టులతో కార్మికులలో వ్యతిరేకతను రాష్ట్ర ప్రభుత్వం మూటగట్టుకున్నదని సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను అన్నారు. స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్‌లో శనివారం తెలంగాణ శిల్పకళా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. అసంఘటిత కార్మికులు భవన నిర్మాణ,హమాలీ, ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్,బీడీ కార్మికులకు సామాజిక భద్రత చట్టం,వెల్ఫేర్ బోర్డు సంక్షేమ పథకాల అమలు, కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈనెల 21న చలో హైదరాబాద్ చేపట్టామన్నారు. అయితే ప్రభుత్వం కార్మికులను ముందస్తుగా అరెస్టు చేసి ప్రజాస్వామికంగా వ్యవహరించిందన్నారు. ఎన్ని అక్రమ అరెస్టులు చేసిన కార్మికుల సమస్యలు పరిష్కరించేంతవరకు ఉద్యమాలు ఆగవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం జిల్లా నాయకులు చల్లా జయకృష్ణ, ములకలపల్లి పద్మ, మండల కార్యదర్శి షేక్ ముస్తఫా, కంచుపాటి రాంబాబు ,నకిరికంటి అంజయ్య, బుద్ధి నరసింహారావు, కస్తాల శాంతయ్య, కూరాకుల వీర నాగేశ్వరరావు, నరేష్, గోపి ,సైదులు, వెంకటేశ్వర్లు, ప్రభాకర్ పాల్గొన్నారు.

చిలుకూరు: ముందస్తు అరెస్టు చేయడం సరైనది కాదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాగాటి రాములు అన్నారు. శనివారం మండలంలోని సీపీఐ(ఎం) కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాదు వెళుతున్న ప్రజా సంఘాల నాయకులను అరెస్టు చేయడం తమ సమస్యలను చెప్పుకునే హక్కు ప్రజా సంఘాల నాయకులకు ఉందన్నారు. కార్మికుల పై వేధింపులు వెంటనే ఆపాలన్నారు ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) బేతవోలు కార్యదర్శి పిల్లి వీరమల్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారసాని వెంకటేశ్వర్లు తురక నాగేశ్వరరావు పోలీసులు పాల్గొన్నారు.

మఠంపల్లి: కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ మహాధర్నాకు వెళ్లకుండా చేసిన అక్రమ అరెస్టుల ఖండిస్తూ శనివారం మండలంలోని మంచా తండా గ్రామంలో నిరసన చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డులో వేలకొద్దీ పెండింగ్ క్లైములు ఉన్న పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు.తక్షణమే ప్రభుత్వం వైఖరి మార్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పల్లె వెంకటేశ్వర్లు, నాగ, శ్రీను, రాజా, సరిత పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-చింతలపాలెం

మేళ్లచెరువు మండల కేంద్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వట్టేపు సైదులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమం నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి, తహసీల్దార్ జ్యోతికి మెమోరాండం అందజేశారన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. మండల కేంద్రంలోని పేదలకు ఇందిరమ్మ కాలనీలు, ఇంటి పట్టాలు ఇవ్వాలని, కందిబండ, హెమ్లాతండ గ్రామాల్లో ఉన్న డబల్ బెడ్ రూమ్‌లు, ఇళ్ల పట్టాలు పేదలకు ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని వారన్నారు. గ్రామాలలో గత 20 రోజుల నుండి సీపీఐ(ఎం) పోరుబాట సర్వేలు నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే ప్రజా పోరాటాలు చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) ప్రజాసంఘాల మండల నాయకులు గుండు సైదులు, పాలేటి వెంకటేశ్వర్లు, మేడిపల్లి అశోక్, భావన ఆదినారాయణ, పాలెల్లి అంజి, కోమరాజు భాస్కర్, నరేష్, శంబయ, ఆర్ శీను, రాజేష్, సామేలు తదితరులు పాల్గొన్నారు.

సమర్థవంతంగా ధాన్యం సేకరించాలి

నవతెలంగాణ-మునగాల

ఈ యాసంగిలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా సమర్ధవంతంగా ధాన్యం సేకరణ చేపట్టాలని మునగాల తహసీల్దారు వలిగొండ ఆంజనేయులు సూచించారు. శనివారం తహసీల్దారు కార్యాలయంలో సింగిల్ విండో సిఈఓలు విటికెలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, వాటి నిర్వహణ, విధి విధానాల గురించి చర్చించారు. గత వానాకాలంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మార్పులు చేర్పులు ఏమైనా ఉన్నా సోమవారం వరకు తుది జాబితా తెలియజేయాలని ఆదేశించారు. రైతు వివరాలు ట్యాబ్లలో నమోదు చేసి, రైతు లకు త్వరగా మద్దతు ధరతో పా టు బోనస్ కూడా వచ్చేలాగా సెంటర్ నిర్వాహకులు కృషి చేయా లన్నారు. మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జర గకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి రమేష్ దీనదయాల్, మండల వ్యవసాయ అధికారి బుంగ రాజు, మున గాల ఎస్సై ప్రవీణ్ కుమార్, ఐకెపి శాఖ ఏపీఎం నగేష్ పాల్గొన్నారు.

ప్రపంచ నీటి దినోత్సవం

నవతెలంగాణ-మఠంపల్లి



ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా శనివారం సాగర్ సిమెంట్స్ పరిశ్రమలో నీటి వినియోగంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎం.వి రమణమూర్తి,ప్లాంట్ మేనేజర్ లింగమూర్తి,పర్యావరణ విభాగాధిపతి నాగేశ్వరావులు మాట్లాడుతూ నీటి లభ్యత, ప్రాముఖ్యత, నీటి పరిరక్షణ, భూగర్భ జలాలను మెరుగుపరచుటకు తీసుకోవాల్సిన చర్యల గురించి వరించారు. ఈఏడాది ఐక్యరాజ్యసమితి ఇచ్చిన థీమ్ హిమ పోతాలు లేనియెర్ సంరక్షణ,వాటి ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. నీటి వినియోగాన్ని తగ్గించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు,గ్లోబల్ వార్మింగ్,మంచు కొండలపై మొక్కల సంరక్షణ వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో నాగేశ్వరావు,హెచ్‌ఆర్ మేనేజర్ హేమంత్ కుమార్, పరిశ్రమ ప్రతినిధులు, ఉద్యోగులు, మహిళల, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

కిట్స్ విద్యార్థినికి గేట్ ఆల్ ఇండియా ర్యాంక్

నవతెలంగాణ-కోదాడటౌన్



కిట్స్ ఈ ఈ ఈ విద్యార్థినికి గేట్ ఆల్ ఇండియా ర్యాంక్ స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న సున్నం నాగవేణి అనే విద్యార్థినికి 2025వ సంవత్సరం ప్రకటించిన ఫలితాలలో ఆలిండియా గేట్ స్కోరు 326 సాధించడం జరిగింది.ఈ గేట్ ర్యాంక్ సాధించిన విద్యార్థినికి కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ గారు ,కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున్ రావు గారు,ప్రిన్సిపల్ డాక్టర్ పి గాంధీ గారు మరియు విభాగాధిపతి డాక్టర్ శివాజీ, ఈ ఈ ఈ అధ్యాపక సిబ్బంది అభినందించారు.

పేద ముస్లిములకు చీరల పంపిణీ

నవతెలంగాణ-కోదాడటౌన్

రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్నేని బాబు తెలిపారు. శనివారం కోదాడ పట్టణంలో పేద ముస్లిం మహిళలకు సంఘ సభ్యులు, దాతలు నలజాల శ్రీనివాసరావు, ముత్తవరపు రామారావులతో కలిసి ఉచితంగా చీరలను పంపిణీ చేసి మాట్లాడారు. కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కుల మతాలకు అతీతంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నలజాల శ్రీనివాసరావు, ముత్తవరపు రామారావు, లైటింగ్ ప్రసాద్, పోటు కోటేశ్వరరావు, సాతులూరి హనుమంతరావు, సాదినేని అప్పారావు, సామినేని శ్రీనివాసరావు, కమార్ సుల్తానా, గౌసియా బేగం పాల్గొన్నారు.

రెండవ రోజు పరీక్షలు ప్రశాంతమే

నవతెలంగాణ-మునగాల

పదవతరగతి పరీక్షలు రెండవ రోజు కూడా ప్రశాంతంగా ముగిశా యి.మొత్తం రెండు సెంటర్లలో 309 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సివుండగా ఒక విద్యార్థి గైర్హాజరు అయ్యారు. విద్యార్థు లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వివిధ శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. పరిక్షా కేంద్రాలను మునగాల ఎస్ఐ బి ప్రవీణ్ కుమార్ పరిశీలించి మాట్లాడారు. అంతకు ముందు పరిక్షా కేంద్రాలను తాహసీల్దారు వలిగొండ ఆంజనేయులు, మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు, సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.

25న చలో హైదరాబాద్

నవతెలంగాణ-మరంపల్లి

ఈనెల 25న జీపీ కార్మికులు చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లేందుకు అనుమతివ్వాలని శనివారం ఎంపీడీవో కార్యాలయంలో జిపి కార్మికులు వినతి పత్రం అందించారు. ఈకార్యక్రమంలో సీఐటీయూజిల్లా కమిటీ సభ్యుడు సయ్యద్. రనిమియా, గ్రామపంచాయతీ యూనియన్ అధ్యక్షులు సైదా నాయక్ ,కోళ్ల గురువారెడ్డి, బాల సైదా, భూక్య సైదా పాల్గొన్నారు.

సమగ్ర యువజన విధానాన్ని రూపొందించాలి

నవతెలంగాణ-మోతె



యువతీ యువకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమగ్ర యువజన విధానాన్ని రూపొం దించాలని డీవైఎఫ్ఐ మాజీ రాష్ట్ర నాయకులు మట్టిపెళ్లి సైదులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన డీవైఎఫ్ఐ మండల 5వ మహాసభలోఆయన మాట్లాడుతూ దేశంలో 52 శాతం యువతీ యువకులు ఉన్నారని వారికి ఉద్యోగ ఉపాధి కల్పించడంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయన్నారు. భగత్ సింగ్ వర్ధంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలన్నారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు సానబోయిన ఉపేందర్ మాట్లాడుతూ రాజీవ్ యుకాస్ పథకం ద్వారా అర్హులైన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్లో యువత సంక్షేమానికి మొండి చెయ్యి చూపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మహాసభ మాజీ సంఘం అధ్యక్షులు బూడిద లింగయ్య అధ్యక్షతన నిర్వహించారు ఈ సభలో ఆ సంఘం మండల కార్యదర్శి వెలుగు మధు చేగువేరా రైతు సంఘం మండల నాయకులు నాగమల్లయ్య గిరిజన సంఘం మండల నాయకులు వ్యాకాస మండల నాయకులు చర్లపల్లి మల్లయ్య భానోతు వెంకన్న సీఐటీయూ మండల కన్వీనర్ దోసపాటి శ్రీనివాస్, సంఘము మండల నాయకులు బానోతు రమేష్ శీలం సతీష్ చెరుకు శ్రీను మొగిలి ఉపేందర్ పాల్గొన్నారు.

టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా పరశురాం

నవతెలంగాణ-సూర్యాపేట



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా జిల్లా కేంద్రానికి చెందిన పాలడుగు పరశురాం నియమి తులయ్యారు. శనివారం హైదరాబాద్‌లోని తన కార్యా లయంలో సీఎం ఆదేశాల మేరకు టిపీసీసీ ఎస్సీ సెల్ చైర్మెన్ నాగరిగారి ప్రీతం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పరశురాం మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా కాంగ్రెస్‌లో కొనసాగుతూ పార్టీకి సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. పార్టీని నమ్ముకుని పని చేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని చెప్పిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌గౌడ్ మాటలు తన నియా మకంతో నిజమైందన్నారు. అందుకు మహేష్ గౌడ్‌కి, రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. ఈ సంధర్భంగా తన నియామకానికి సహ కరించిన తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్‌రెడ్డి, సహచర మిత్రులకు, కృతజ్ఞతలు తెలిపారు.

ధర్నాకు అనుమతిని ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-మునగాల



ఈ నెల 25 నఇందిరా పార్కు వద్ద జీపీ కార్మికుల మహధర్నాకు అనుమతిని ఇవ్వాలని కోరుతూ శనివారం జీపి కార్మికులు ఎంపిడిఓకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీల కార్మికులు దర్నాకు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారించటం ప్రభుత్వం విఫల మైందన్నారు.వేతనాలు పెంచాలని,పెండింగ్‌లో ఉన్న వేతనాలను ఇవ్వాలని, జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో జిపి జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గురవమ్మ, మండల అధ్యక్షులు ఎల్ నాగార్జున,వెంకన్న పాల్గొన్నారు.



సమాజ అభివృద్ధికి సువెన్ ఫార్మా సేవలు

- ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ వేణారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

సమాజ అభివృద్ధికి సువెన్ ఫార్మాస్యూటికల్స్ కంపెనీ పాటుపడడం అభినందనీయమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శనివారం స్థానిక 6వ వార్డు లోని ప్రాథమికోన్నత పాఠశాలలో 40 మంది విద్యార్థులకు సువెన్ ఫార్మాస్యూటికల్స్ వారి సహకారంతో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్, షఉ, టై, బెల్ట్ లుపంపిణీ చేసిన అనంతరం వారు మాట్లాడారు. ఇంగ్లీష్ మీడియం ద్వారా విద్యను అందించి గ్రామ ప్రజల సహకారంతో విద్యార్థుల సంఖ్యను పెంచుకొని విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయ బృందం తీవ్ర కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు, హెచ్ ఆర్ హెడ్ వెంకటరమణ, పివి రమణ, ఎంవి రమణ,డిప్యూటీ మేనేజర్ సైదులు, క్యాప్షన్ మేనేజర్ జీవన్ నాయక్,6వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సునీల్ రెడ్డి,అక్షర ఫౌండేషన్ అధ్యక్షుడు యాస శృతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్‌నాయక్, ఉపాధ్యాయులు విశ్వబాల, నాగమణి, లక్ష్మి పాల్గొన్నారు.

3

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

ఆదివారం | మార్చి 23, 2025 | www.navatelangana.com



31వరకు ఎల్ఆర్ఎస్ కట్టాలి

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎం)

ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణ కోసం గతంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు మార్చి 31లోగా ఎల్ఆర్ఎస్ కట్టుకోవాలని ఎంపీడీవో రాములు నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ కోసం గతంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు మార్చి 31 లోపు ఎల్ఆర్ఎస్ కట్టుకున్న వారికి రాయితీలు 25శాతం మినాయింపు ఉంటుందని, ఏప్రిల్ 1 నుంచి పూర్తి శాతం రాయితీని లబ్ధిదారులు చెల్లించవలసి ఉంటుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని ఎల్ ఆర్ఎస్ కట్టాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ కట్టని వారికి ఇంటి నిర్మాణం కోసం ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని పంచాయతీ కార్యదర్శులకు ఆయన సూచించారు. గ్రామాలలో మంచినీటి సమస్య లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ పద్మావతి ఆర్డబ్ల్యూ ఎస్ ఏ ఈ మేయర్ సాయి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-బొమ్మలరామారం



మండలంలోని మల్యాల గ్రామంలో శుక్రవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్ పైలెట్ శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో రోడ్డు పనులు ప్రారంభించామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి చెందుతాయని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సింగర్తి మల్లేష్, మాజీ సర్పంచ్ బిట్టు శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు పోలగోని యాదగిరి, ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి శ్రీరాములు, మంచాల జంగయ్య, బిక్షపతి, మైలారం సుదర్శన్, గుండె నవీన్, రమేష్, మల్లేష్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి సరే.. నీళ్లు, నీడేది.. ?

- పని ప్రదేశాల్లో కనిపించని కనీస వసతులు
- చట్ట ఉల్లంఘనకు పాల్పడుతున్న అధికారులు
- చెట్ల నీడలోనే సేద తీరుతున్న కూలీలు

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

ఎట్లాంటి వ్యవసాయ పనులు లేని వేసవిలో ఉపాధి పనులు కల్పించడం సరే గానీ, పని చేసే కూలీలకు నిలువ నీడ, తాగేందుకు నీళ్ల లేక ఎర్ర జెండాలో ఇబ్బందులకు గురవుతున్నారు. కనీస వసతులు కల్పించాల్సిన అధికారులు చట్ట ఉల్లంఘనకు పాల్పడుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల అలసత్వం వల్ల చెట్ల నీడల్లోనే సేద తీరాల్సిన దుస్థితి కూలీలకు దాపురించింది. చట్టం ప్రకారం పని ప్రదేశాల్లో కూలీలకు నీడ, తాగునీరు, ప్రథమ చికిత్స వంటి సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నా ఇవి ఏమి పాటించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 'పనైనా చూపండి లేదా తిండైన పెట్టండి' అనే నినాదంతో వామపక్ష పార్టీలు చేపట్టిన పోరాటం వల్ల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం యూపీఏ ప్రభుత్వ ఆయాంలో వామపక్ష ఎంపీల ఒత్తిడి వల్ల 2005 ఆగస్టు 25న చట్టం రూపం దాల్చింది.ఈ చట్టం ప్రకారం పని కోరిన వయోజనులకు 15 రోజుల లోపల తేలికపాటి పనులు కల్పించాలి.పని కల్పించ లేకపోతే కనీస వేతనం అంద జేయాలి. పనిచేసిన కూలీలకు వారం లోపల వేతనాలు చెల్లించాలని,ఉచితంగా పార, గడ్డపార వంటి పనిముట్ల తో పాటు రవాణా సౌకర్యం కల్పించాలని ఉన్నా ప్రస్తుతం ఇవేమీ అమలు పరచకుండా అధికారులు చట్ట ఉల్లంఘనలకు పాల్పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఈ వేసవిలో పనులు ప్రారంభమై నెల రోజులుగా వస్తున్నా కూలీలకు వేతనాలు అందని పరిస్థితి. రోజు కూలి రూ.230కి తగ్గకుండా అందయాల్సి ఉన్నా.. రోజు కూలి ఎంత పడుతుందో తెలుసుకుందామంటే పే స్లిప్పులు ఇవ్వని పరిస్థితి దాపురించిందని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించకపోనూ, చేసిన పనికి పే స్లిప్పులు,



సకాలంలో వేతనాలు ఇవ్వడం లేదని కూలీలు ఆరోపిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 53.08 లక్షల మందికి ఉపాధి కార్డులు ఉన్నాయి.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 7,52,975 మందికి జాబు కార్డులు ఉండగా 5,77,129 కూలీలు ఉన్నారు. నారాయణపురం మండలంలో11,532 జాబ్ కార్డులను మంజూరు చేయగా 22,029 మంది కూలీలు ఉన్నారు.ఇందులో 12,915 మంది కూలీలు పనిచేస్తున్నారు. మండలంలో ఉపాధి హామీ పథకం కింద గత నెల రోజుల నుండి గుట్టల చుట్టు కందకాలు తొవ్వడం. ఫార్మేషన్ రోడ్లు పోయడం,రైతుల భూముల్లో లేవలింగు చేయడం,చెట్లు కొట్టడం వంటి పనులు ఊపందుకు ఉన్నాయి.

వసతులు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నం: ప్రశాంతి -ఏపీవో

పనులు ప్రారంభమై మూడు వారాలే అవుతుంది. వసతులు కల్పించేందుకు ప్రయత్నం చేస్తున్నాం. నీడ, నీటి వసతి గ్రామపంచాయతీ వారు కల్పించాల్సి ఉంది. పని ప్రాంతం 5 కిలోమీటర్లు దాటి ఉంటే ఆరోజు కూలి డబ్బులకు 10 శాతం అదనంగా రవాణా డబ్బులు చెల్లిస్తాం. 15 రోజులకోసారి వారి బ్యాంకు ఖాతాలోనే కూడా కూలీల వేతనాల జమ అవుతున్నాయి. నీడ కోసం టెంట్ కవర్లు, నీళ్ల కోసం క్యాన్లు అందజేశాం.

ఎండకు ఇబ్బంది అవుతుంది: చింతకాయల మంజుల -వాయిలపల్లి



పని ప్రాంతంలో నీడ, నీళ్ల వంటి సౌకర్యాలు కల్పించకపోవడంతో ఎండకు ఇబ్బంది అవుతుంది. అలసిపోయి కాసేపు కూర్చుందామంటే నీడ లేదు. ధూప అయితే నీళ లేవు ఇంటి దగ్గర నుంచి తీసుకుపోయిన నీళ్లు అయిపోతే గొంతు ఎండిపోతుంది. నీళ్ల, నీడ వసతి కల్పించాలి.

రోజు కూలీ ఎంత పడుతుందో తెలుస్తలే- కోల ఇందిరమ్మ వాయిల్లపల్లి



పే స్లిప్పులు ఇవ్వకపోవడం వల్ల తాము చేసిన పనికి రోజు ఎంత కూలి పడుతుందో తెలుస్తలేదు. పనిచేయబట్టి నెల రోజులుగా వస్తున్న కూలీ డబ్బులు బ్యాంకులో పడతలేవు. ఎర్రటి ఎండలో పనిచేసినా సమయానికి కూలి డబ్బులు చేతికి రావట్లేదు.

కనీస వసతులు కల్పించాలి: వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు చింతకాయల నరసింహ



వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకొని పని ప్రాంతంలో నీడ నీళ్ల వంటి కనీస వసతులు కల్పించాలి. కూలీలందరికీ 15 రోజులలోపు బ్యాంకు ఖాతాలో వేతనాలు జమ చేయాలి.గతంలో మాదిరిగా పనిముట్లు అందజేయాలి. ఎండల తీవ్రతను బట్టి తేలికపాటి పనులు చేయిస్తూ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలి.పెరిగిన నిత్యవసర వస్తువుల దృశ్య రోజు కూలి రూ.600లు పడేటట్లు చూడాలి.

ప్రజా సమస్యలపై జిల్లా వ్యాప్తంగా నిరసనలు



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-బీబీనగర్

జిల్లాలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 23, 24, 25 తేదీలలో జిల్లా వ్యాప్తంగా జరిగే గ్రామీణ నిరసన కార్యక్రమాలతో పాటు 27, 28, 29 తేదీలలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు జరుగు ధర్నా ను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు ఎరుకల బిక్షపతి అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ ను పరిశీలిస్తే జిల్లాకు గాని, మండలానికి గాని కేటాయించింది శూన్యమని అన్నారు, బీబీనగర్ లో ఉన్న ఎయిమ్స్ కు కేంద్ర ప్రభుత్వం ఒక పైసా కేటాయించలేదని అన్నారు, బునాదిగాని కాలువ, బొల్లె పెల్లి కాలువ, ధర్మారెడ్డి పెల్లి కాలువల కోసం కొంత డబ్బు మాత్రమే కేటాయించారని తెలిపారు. కేటాయించిన డబ్బుతో కాలువల పనులు పూర్తి కావని అన్నారు, రెండు ప్రభుత్వాలు బడ్జెట్లో నిధులు కేటాయించలేదని విమర్శించారు, కేవలం 500 కోట్లు కేటాయిస్తే పనులు పూర్తి అయ్యేవని తెలిపారు, జనవరి 26 నుండి తెల్ల రేషన్ కార్డులు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఏ ఒక్కరికి ఇవ్వలేదని అన్నారు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి జిల్లాలో ఎక్కడా కూడా నిర్మాణం చేపట్టలేదని తెలిపారు, జిల్లాలో వరితో పాటు ఇతర ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని జిల్లా ని కరువు ప్రాంతంగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, మండలంలోని రాయరావుపేట గ్రామంలో సర్వే నెంబర్ 178 లో అదే గ్రామంలో ఉన్నటువంటి నిరుపేదల కు ఇంటి స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు, బీబీనగర్ లో ఇంటి ఆస్తి పన్ను చెల్లిస్తున్న వారి వివరాలను ఆన్ లైన్లో నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శితో పాటు సంబంధిత పై అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, అర్థంతరంగా అగిపోయిన వివిధ రకాల రోడ్లను ,డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, కార్యదర్శి నాయకులు రేసు రామచంద్రారెడ్డి, బాల బోయిన జంగయ్య, మేకల బాబు పాల్గొన్నారు.

నేడు రామన్నపేటకు జాన్ వెస్లీ రాక

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండల సమగ్ర అభివృద్ధి కోసం, ప్రజాసమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాచైతన్య పాదయాత్రను ప్రారంభించడానికి ఈనెల 23న మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అయనతో పాటు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి రానున్నారని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం తెలిపారు. శనివారం మండల కేంద్రంలో వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 23న ప్రారంభమవుతున్న ప్రజా చైతన్య పాదయాత్ర మండలంలోని 24 గ్రామాలలో ఆరు రోజులపాటు గ్రామ గ్రామం తిరుగుతూ 132 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించి, ఆ పాదయాత్రలో ప్రజా సమస్యలను తెలుసుకొని, వాటిని అధ్యయనం చేసి ఈనెల 28న తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, తహసిల్దార్ కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేస్తామని వారు తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమానికి సిపిఐ(ఎం) పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మహమ్మద్ జహంగీర్, ఇతర నాయకులు హాజరుకానున్నారని వారు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు పాదయాత్రకు స్వాగతం పలికి పాదయాత్ర బృందం సభ్యులకు తమ సమస్యలను వివరించాలని వారు సూచించారు.

28న ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-తుర్కపల్లి

మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం సీనియర్ నాయకులు కొక్కొండ లింగయ్య అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ.. మండలంలో స్పెషల్ అధికారుల పాలనలో గ్రామాలలో అభివృద్ధి పనులు కుంటూ పడ్డాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు 15 నెలలు కావస్తున్నా, ఎన్నికల హామీలు అమలు చేయలేదన్నారు. రేషన్ కార్డులు లేని పేద ప్రజలు నూతనంగా రేషన్ కార్డులు మంజూరు కాక గత 10 సంవత్సరాలుగా ఎదురు చూస్తూ, అర్ధాకలితో అలమటిస్తున్నారని ప్రభుత్వం వెంటనే పేద ప్రజలకు నూతన రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 28న తలపెట్టిన ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నాను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొక్కొండ లింగయ్య గడ్డమీది నరసింహ తలారి మాతయ్య తూటి వెంకటేశం ఆవుల కలమ్మ గుండెబోయిన వెంకటేశం పాల్గొన్నారు.

సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

సబ్సిడీపై వ్యవసాయ యాంత్రికరణ పరికరాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారి వర్షిత తెలిపారు.40 సబ్సిడీ పై 5 బ్యాటరీ స్ప్రేయర్స్,పవర్ స్ప్రేయర్స్,3 రోటావేటర్స్, 2 డిస్క్ హారో,1 బ్రష్ కటర్ వ్యవసాయ శాఖ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయన్నారు.కావలసిన రైతులు ఈ నెల 25 లోపు పట్టా పాస్ బుక్ జిరాక్స్,ఆధార్ జిరాక్స్ జత చేసి దరఖాస్తు చేసుకోవాలాన్నారు.మహిళ రైతుల దరఖాస్తులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు.ఈ దరఖాస్తులను మండల వ్యవసాయ కార్యాలయంలో లేదా రైతు వేదికలో గాని అందజేయాల్సిందిగా కోరారు.

'అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం'

నవతెలంగాణ-రామన్నపేట

ఓయూ క్యాంపస్‌లో ఉద్యమాలు ధర్నాలో నిరసనలు మీటింగ్లు పెట్టరాదని ప్రభుత్వం ప్రకటించడం పట్ల నిరసన వ్యక్తం చేసిన నాయకులను అక్రమ అరెస్టులు చేయడానికి ఖండిస్తున్నామని ఏఐవైఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, బీఆర్ఎస్ కొమ్మాయిగూడెం గ్రామ అధ్యక్షులు బుర్రశ్రీశైలం యాదవ్ అన్నారు. శనివారం ఏఐవైఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, బుర్ర శ్రీశైలం, గుజ్జుల సంజీవరెడ్డి, నల్ల మహేష్ లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముట్టడికి గానీ, ధర్నాకు గానీ ఎలాంటి పిలుపు ఇవ్వకున్నా పోలీసులు అక్రమంగా అరెస్టు చేసారని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విద్యార్థులకు బడ్జెట్ లో తగినన్ని నిధులు కేటాయించలేదని, విద్యార్థులకు ఇప్పుడు కేటాయించిన బడ్జెట్ ఇంతకుముందు పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ ఫీజులకే సరిపోవని వారు విమర్శించారు. ఈ విద్యా సంవత్సరం బడ్జెట్ లేకుండా స్కూల్స్ ఎలా నడిపిస్తారని ప్రభుత్వాన్ని వారు ప్రశ్నించారు. బీఆర్ఎస్వీ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన సందర్భంలో ముందస్తు గానే బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నామని బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర శ్రీశైలం యాదవ్ అన్నారు.

సంత వేలానికి దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎం)

మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే సంత నిర్వహణకు వేలం వేయుటకు ఈనెల 26 లోపు గ్రామపంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని గ్రామ ప్రత్యేక అధికారి రాములు నాయక్, గ్రామపంచాయతీ కార్యదర్శి ఆనంద్ కుమార్ తెలిపారు.

ఎన్నికల్లో అవినీతిని అరికట్టాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-గుండాల



భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రమని,ఎన్నికల్లో అవినీతిని అరికట్టాలని యాదాద్రి భువనగిరి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం అన్నారు.శనివారం మండలంలోని పెద్దపడిశాల, నూనెగూడెం గ్రామాలలో ప్రజా నాట్యమండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చైతన్య కళా యాత్రలో భాగంగా బూతుల పురాణం, గొర్రెలు తిరగబడతాయనే వీధి నాటికలను ప్రజల కళ్లకు కట్టినట్టు ప్రదర్శించి ఆలోచింపజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కళాకారుల బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ ప్రజా నాట్యమండలి దేశ వ్యాప్తంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం కాలం నుండి నేటి వరకు అనేక సందర్భాలలో తన శక్తి మేరకు ఆధునిక సమాజంలో పేరుకుపోయిన వరకట్నం, మహిళా చైతన్యం, మూఢ నమ్మకాలు, చదువు, వెలుగుతో పాటు ప్రభుత్వ పథకాల అమలు, ప్రజాస్వామ్యంలో రాజకీయ అవినీతి, ఎన్నికలలో రాజకీయ పార్టీలు మద్యం, డబ్బుల పంపిణీ అరికట్టాలని కోరుతూ అనేక ప్రజా చైతన్య కార్యక్రమాలు స్వచ్ఛందంగా చేపట్టి ప్రజలను చైతన్యం చేయడంలో అగ్రభాగాన నిలిచిందని కొనియాడారు. రాబోయే రోజుల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సంఘాలు ప్రజలను చైతన్యం చేసి ఎన్నికల్లో రాజకీయ పార్టీలు అభ్యర్థుల గెలుపు కోసం ఉపయోగించే మద్యం,డబ్బుతో పాటు ఇతర ప్రలోభాలను అరికట్టి భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు స్వార్థ,రాజకీయ అవకాశ వాదులను,అవినీతి పరులను ఓడించి గ్రామాభివృద్ధి కై అంకితభావంతో పని చేసే అభ్యుదయ భావాలు గల అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు,మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ, ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షులు గంటెపాక శివ, కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,కళాకారుల బృందం, మండల కమిటీ సభ్యులు యండీ ఖలీల్, మల్లెబోయిన బాలయ్య,పెద్దపడిశాల మాజీ ఉప సర్పంచ్ అంజయ్య, లింగయ్య, యాకన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

మీ సేవలో తంబు విధానాన్ని రద్దు చేయాలి



- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో నమోదు చేయుటకు మీ సేవలో ఏర్పాటు చేసిన తంబు విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కమిటీ జనరల్ బాడీ సమావేశం కోష్ను సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డు ఈరోజు సమస్యల నిలయముగా మారిందన్నారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటియుసి నిరంతరం పోరాడుతుందన్నారు.గత కొన్ని నెలలుగా కార్మికులకు డబ్బులు ఇవ్వడం లేదని ఆన్లైన్లో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పరిష్కరించడంలో లేబర్ డిపార్ట్మెంట్ వైఫల్యం చెందిందన్నారు.ఆన్లైన్ అప్డేట్ పేరుతో కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.కార్మికులు రోజుల తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మిక సంక్షేమ బోర్డులో జమ కావాల్సిన సెస్సు సక్రమంగా వసూలు చేయకపోవడం వల్ల కార్మిక సంక్షేమ నిధులు పెరగడం లేదన్నారు.సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిథ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.మెడికల్ చెకప్ ల పేరుతో జరుగుతున్న ఆర్థిక దోపిడి పై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాలు వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కార్మిక వ్యతిరేక విధాలు తిప్పికొట్టేందుకు పోరాటాలు తీవ్రతరం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చునగోని గాలయ్య,మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్,ఏఐటీయూసీ మండల అధ్యక్షులు దుబ్బాక సంజీవ,ప్రధాన కార్యదర్శి చిలువేరు అంజయ్య,భవన నిర్మాణ కార్మిక సంఘ%శీ% నాయకులు సుక్క యాదయ్య, బోయ శంకరయ్య,జనగాం శంకరయ్య, సిరుపంగి గాలయ్య,గోల్లూరి సత్యనారాయణ,ఈద మల్లయ్య,కందుల మోహన్,దుబ్బాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజాచైతన్య పాదయాత్ర ప్రారంభం

నవతెలంగాణ-రామన్నపేట



నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో మండల వ్యాప్త ప్రజా సమస్యలను అధ్యయనం చేసి వాటిని పరిష్కారానికి ప్రభుత్వం పై ఒత్తిడి తేవడానికి ఈనెల 23 నుండి 28 వరకు ఆరు రోజులపాటు 24 గ్రామాలలో 132 కిలోమీటర్ల పాదయాత్ర మండలంలోని 11 మంది నాయకులతో ఈనెల 23న మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామం నుండి ప్రారంభం కానున్న ప్రజా చైతన్య పాదయాత్రలో మండలానికి చెందిన 11మంది పార్టీ నాయకులు పాదయాత్రలో నడవనున్నారు. రామన్నపేట మండల సిపిఐ (ఎం) పార్టీ కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేసి, ప్రస్తుతం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా పని చేస్తూ ప్రజా చైతన్య పాదయాత్ర బృందానికి నాయకత్వం వహిస్తున్న కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన జల్లెల పెంటయ్య, ఎస్ఎఫ్ఐలో వివిధ హోదాలో పనిచేసి, పార్టీ మండల కార్యదర్శిగా రెండు పర్యాయాలుగా పనిచేస్తున్న మునిపంపుల గ్రామానికి చెందిన బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘంలో పనిచేస్తూ పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులుగా పనిచేస్తున్న నిర్నెముల గ్రామానికి చెందిన బోయిని ఆనంద్, ప్రజా సంఘంలో పనిచేస్తూ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులుగా పనిచేస్తున్న రామన్నపేట పట్టణానికి చెందిన కందుల హనుమంతు, ఇస్కిల్ల గ్రామానికి చెందిన రైతు సంఘం నాయకులు, పార్టీ మండల కమిటీ సభ్యులు గన్నెబోయిన విజయభాస్కర్, పార్టీలో మండల కమిటీ సభ్యులుగా పనిచేస్తున్న కక్కిరేణి గ్రామానికి చెందిన వేముల సైదులు, రామన్నపేట పట్టణానికి చెందిన సిఐటియు నాయకులు, మండల కమిటీ గొరిగే సోములు, దుబ్బాక గ్రామానికి చెందిన పార్టీ మండల కమిటీ సభ్యులు మేడి గణేష్,శోభనాద్రిపురం గ్రామానికి చెందిన మహిళా సంఘం నాయకురాలు, శోభనాద్రిపురం గ్రామానికి చెందిన పార్టీ మండల కమిటీ సభ్యులు బొడిగే రజిత, కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు శానగొండ రామచంద్రం, మహిళా సంఘం నాయకురాలు, పార్టీ మండల నాయకురాలు శోభనాద్రిపురం గ్రామానికి చెందిన కొమ్ము అంజమ్మ పాదయాత్ర బృందంలో ఉండగా మిగతా నాయకులు పాదయాత్రకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ కొనసాగనున్నారు.

ఉపాధి కూలీల బకాయిలను చెల్లించాలి

నవతెలంగాణ-వలిగొండరూరల్

ప్రభుత్వం ఉపాధి కూలీలకు 6 వారాలుగా చెల్లించవలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామీ అన్నారు. శనివారం మండలంలోని వెంకటాపురంలో కొనసాగుతున్న ఉపాధి పనులను పరిశీలించి మాట్లాడుతూ ఉపాధి కూలీలకు 6 వారాలుగా రావలసిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, అందరికీ పే స్లిప్పులు అందించాలని, వేసవి కాలం ప్రారంభం కావడంతో ఎండ తీవ్రతకు టెంట్, మంచి నీటి వసతి కల్పించి సమ్మర్ అలవెన్స్ ప్రకటించాలని అన్నారు. అనంతరం ఉపాధి కూలీలా నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జక్కుల నర్సింహా, కార్యదర్శిగా జాల వరమ్మ ఉపాధ్యక్షులుగా చిలుముల సూర్యకల, కొత్త కవిత, ఎలగందుల భాగ్య సహాయ కార్యదర్శిగా లావణ్య, మంజుల మరికొంత మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహా , జక్కుల రాములు, కర్ణకంటి యాదయ్య వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు కంబాలపల్లి సరిత తదితరులు పాల్గొన్నారు.

శాలివాహన చక్రవర్తి జయంతి

నవతెలంగాణ-భువనగిరి

నవీన శక పురుషుడు శాలివాహన చక్రవర్తి జయంతిని కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని మొల్లమాంబ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో శాలివాహన చక్రవర్తి పరిపాలన అద్భుత ఘట్టమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు తాడూరు అంజయ్య, గౌరవ అధ్యక్షులు తాడూరు చంద్రయ్య, భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడురు నరసింహ్మా, నాయకులుబాల శంకర్, కోశాధికారి తాడురు రాజ్ కుమార్, తాడురు మల్లేష్ మాజీ కౌన్సిలర్ తాడురు బిక్షపతి పాల్గొన్నారు.

శ్మశాన వాటిక చుట్టూ ప్రహరీగోడ నిర్మించాలి

నవతెలంగాణ-మోటకొండూరు



పట్టణ కేంద్రంలో ఉన్న శ్మశాన వాటికలో ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించి దాని చుట్టూ ప్రహరీ గోడను నిర్మించి ఆ ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయ రాములు, పార్టీ మండల కార్యదర్శి కొల్లూరు అంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ(ఎం) మోటకొండూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానికంగా నిర్మించి కనీస సౌకర్యాలు లేక అసంపూర్తిగా ఉన్న శ్మశాన వాటికను సందర్శించి పలు సమస్యలు గుర్తించడం జరిగింది. ఈ సందర్భంగా బొలగాని జయ రాములు కొల్లూరి ఆంజనేయులు సంయుక్తంగా పాల్గొని మాట్లాడుతూ పెద్దవాగు దగ్గర మోటకొండూరు పట్టణ కేంద్రంలో పేరుకే శ్మశాన వాటిక నిర్మించారని ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో దాని చుట్టూ ప్రహరీ గోడ నిర్మించడంలో మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మోటకొండూరు పట్టణ కార్యదర్శి వడ్డేబోయిన మహేందర్, సహాయ కార్యదర్శి చెరుకు అనిల్, మండల నాయకులు బండెల పోచయ్య, వంగపెల్లి సాయిలు, భువనగిరి యాదయ్య, కొల్లూరు లక్ష్మయ్య, బోట్ల తిరుమల్, జంగవెల్లి శ్రీను, మామిడాల కనకయ్య, వడ్డెబోయిన స్వామి, నరసింహ, గోపాల్, చీరాల ఉపేందర్ పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు

నవతెలంగాణ-భువనగిరి

పట్టణంలోని జంకానగూడెం సీతానగర్‌లో గడ్డి పిచ్చి మొక్కలు పెరిగి, మురుగు కాల్వల నీరు ప్రవహించక పోవడంతో మాజీ కౌన్సిలర్ బంగారు రెక్కల స్వామి పారిశుద్ధ కార్మికులను కలిసి సమస్యను వివరించి శనివారం పనులు చేయించారు. అంటువ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్ వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇట్టబోయిన సబితా గోపాల్, సానిటర్ ఇన్స్పెక్టర్ రజిత, జవాన్ నర్సింగరావు,లమున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ఎల్ఓసీ లెటర్ అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌను

రాష్ట్ర ప్రభుత్వ విప్పు, ఆలేరు శాసనసభ్యులు, బీర్ల ఐలయ్య శనివారం ఆయన నివాసం వద్ద, ఆలేరు మున్సిపల్ 12వ వార్డులోని వడ్డేమాన్ కుమార్ భార్య అనారోగ్యం కారణంగా నిమ్స్ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో వారి కుటుంబానికి రూ.5లక్షల ఎల్ఓసి లెటర్ ఆఫ్ క్రెడిట్ లెటర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లెల శ్రీకాంత్, బాధితురాలి భర్త వడ్డేమాన్ కుమార్ పాల్గొన్నారు.

అర్హులకు పట్టాలివ్వాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సీపీఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో శనివారం డబుల్ బెడ్ రూమ్ పక్కన సర్వే నెంబరు 8లో ప్రభుత్వ భూమి రెండు ఎకరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు పోరాటానికి సహకరించాలని కోరారు. అర్హులైన పేదలకు పట్టాలు ఇవ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన ఉండలని, సంవత్సరాల కొద్దిగా పేదలు, నిరుపేదలు ఇల్లు స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య సమస్యపై దృష్టి సారించి పేదలకు భూమి పంచాలన్నారు. ఈ కార్యక్రమంలో చెక్క వెంకటేష్, చౌడబోయిన కనకయ్య, చౌడబోయిన పరశురాములు, పొన్నబోయిన రవి, పోతు ప్రవీణ్,తేడు ఆంజనేయులు, గిరబోయిన సామి, ధారవోదయ, బొడ్డు ఆంజనేయులు, మోతే భవాని, సంపత్, యాదమ్మ ,కందుల మధు పాల్గొన్నారు.

బకాయి వేతనాలను చెల్లించాలి

నవతెలంగాణ-వలిగొండ

గత మూడు నెలలుగా గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే బకాయిపడిన వేతనాలను చెల్లించాలని మండల అధ్యక్షుడు కొండ నరసింహ డిమాండ్ చేశారు. శనివారం ఒక ప్రకటనలో ఆయన తెలియజేస్తూ గ్రామాలను పరిశుభ్రంగా చేస్తూ నిరంతరం ప్రజల ఆరోగ్యానికి సహకరిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి మూడు నెలలుగా జీతాలు అందకపోవడంతో కుటుంబాలు దుర్భర స్థితిలో ఉన్నాయని అన్నారు. సిబ్బంది ఇప్పటికే వేతనాలు రాగానే చెల్లిస్తామని పలువురి వద్ద అప్పులు చేయగా ప్రస్తుతం అప్పు పుట్టలేని పరిస్థితి నెలకొందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బకాయి పడిన వేతనాలను వెంటనే చెల్లించి గ్రామపంచాయతీ కార్మికులను ఆదుకోవాలని ఆయన కోరారు.

సాగర్‌లో ఆక్రమణలకు కాదేది అనర్హం

● రోడ్డును సైతం ఆక్రమించేసిన ఆక్రమణదారులు

నవతెలంగాణ-నాగర్జునసాగర్



నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ లో ఆక్రమణకు కాదేది అనర్హం అన్నట్లుగా రోడ్లను సైతం ఆక్రమణదారులు అక్రమముగా ఆక్రమించుకుంటున్నారు. హిల్ కాలనీ కెనాల్స్ ఒకటో వార్డు పరిధిలో రోడ్డుని ఆక్రమించేసి ఇంటి నిర్మాణం చేస్తూ మిగతా రోడ్డు స్థలాన్ని విక్రయించేందుకు కూడా సిద్ధపడ్డారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో గత సంవత్సరం డిసెంబర్లో నాగార్జునసాగర్ బి అండ్ ఆర్ డివిజన్ అధికారికి,మున్సిపల్ కమిషనర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశామని, అదేవిధంగా విజయపురి టౌన్ ఎస్ఐ ఫిర్యాదు ఇచ్చిన ఫలితం లేకుండా పోయిందని స్థానికులు వాపోతున్నారు. బి అండ్ ఆర్ డివిజన్ అధికారులు,పోలీస్ అధికారులు వచ్చి స్థలాన్ని పరిశీలించి ఎవరు ఎటువంటి కట్టడాలు కట్టరాదని పనులు నిలిపివేసిన, కొంతకాలం నిర్మాణం నిలిపివేసిన ఆక్రమణదారులు తిరిగి ఇప్పుడు మళ్లీ అక్రమంగా నిర్మాణాలు సాగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. 50సంవత్సరాలుగా ఉన్నటువంటి దారిని ఏ విధంగా కబ్జా చేస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రోడ్డు ఆక్రమణ విషయమై స్థానిక బిజెపి ఎస్సీ మోర్చా నాయకుడు కే రాందాస్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా 50 గృహాలకు పైగా ఇదే దారిని ఉపయోగించుకునే వారని అట్టి దారిని ఇప్పుడు కబ్జా చేయడం ఎంతవరకు సమంజసం అని, ఇట్టి విషయమై నల్లగొండ జిల్లా కలెక్టర్ కి కూడా ఫిర్యాదు చేస్తున్నామని తెలిపారు.నందికొండ మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత కబ్జాలు అధికమయ్యాయి అని అన్నారు. నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో రాజకీయ నాయకుల అండతోటే కబ్జాలు జరుగుతున్నాయని ఆరోపించారు.

సీపీఐ(ఎం)కు పూర్వ వైభవం తేవడానికి కృషి చేయాలి

● పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి
● సీపీఐ(ఎం)లో చేరికలు

నవతెలంగాణ-మద్దిరాల



దేశంలో,రాష్ట్రంలో అధికారం చెలాయించిన అనేక పార్టీల విధానాలను చూసి విస్తుపోయి ప్రజల కోసం పనిచేసే ఏకైక జెండా ఎర్రజెండా మాత్రమే అని నమ్మి సీపీఐ(ఎం), ప్రజా సంఘాల్లో చేరడం హర్షించదగ్గ విషయమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గోరంట్ల లో రిటైర్డ్ ఎంఈఓ బంధు కృష్ణయ్య ,మరో పది కుటుంబాలుసీపీఐ(కం) చేరారు. వారికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు . అనంతరం పార్టీ మండల కార్యదర్శి పోలోజు సైదులు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ దేశంలో,రాష్ట్రంలో అధికారం చెలాయించిన పార్టీలు ప్రజల బాగు కోసం సరైన విధానాలను రూపొందించడం లేదని అన్నారు. ఆయా పార్టీల విధానాలు చూసి విస్తుపోయి ప్రజల కోసం పనిచేసే ఏకైక జెండా ఎర్రజెండానే అని నమ్మి పార్టీలో చేరడం సంతోష కరమని అన్నారు. పార్టీ పటిష్టత కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో గోరంట్ల గ్రామానికి చెందిన పొట్టబత్తిని లక్ష్మీనారాయణ,దీకొండ రంగయ్య,తడకమల్ల హుస్సేన్,మరికంటి హుస్సేన్, మరిపెద్ది ముత్తయ్య,సైదుల మధుసూదన్ తోపాటు మరికొంతమంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీరాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు , జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి ,జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి బుర్ర శ్రీనివాస్ ,మండల కమిటీ సభ్యులు దీకొండ రంగయ్య బద్దం మల్లారెడ్డి, గ్రామ శాఖ కార్యదర్శి కన్నె వీరన్న ,శాఖ నాయకులు దూదిగామ మల్సూర్ ,గంధసిరి ఎల్లయ్య ,తాళ్లపల్లి చంద్రయ్య ,మెరుగు దేవయ్య ,రాసమల్ల ఆశాలు, రాసమల్ల శ్రీను దీకొండ వెంకన్న ,దీకొండ సోమయ్య ,గంధసిరి వెంకన్న, ,టిక్య ,తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దర్ని అరెస్టు

నవతెలంగాణ-చిట్యాల



గంజాయిని విక్రయిస్తున్న ఇద్దర్ని అరెస్టు చేసినట్టు డీఎస్పీ కె.శివరాంరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. చిట్యాల పట్టణం లోని భువనగిరి రోడ్డు వైపు గల పంజాబీ దాబా హెూటల్ దగ్గర గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఫతేపూర్ జిల్లాకు చెందిన కమలేష్ పాల్ ,నిర్భయసింగ్ రామన్నపేట పట్టణ కేంద్రంలో నివాసం ఉంటూ టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ పై ఐస్క్రీమ్ అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఐస్ క్రీమ్ వ్యాపారంలో లాభాలు లేకపోవడంతో గంజాయి వ్యాపారం చేసి ఈజీగా డబ్బు సంపాదించవచ్చునని ఆశతో ఉత్తర ప్రదేశ్ కు చెందిన పంకజ్ అనే వ్యక్తి నుండి 37,500 విలువ గల కేజీన్నర గంజాయిని కొనుగోలు చేశారు. మోటార్ సైకిల్ పై ఇక్కడికి వచ్చి చిట్యాల పట్టణానికి శివారులోని పంజాబీ ధాబా దగ్గర గంజాయి తాగే వారికి చిట్యాల చుట్టుపక్కల ఉన్న కాలేజీ స్టూడెంట్స్ ,అవసరం ఉన్న వ్యక్తులకు ,గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లలో తయారుచేసి అమ్మాలని ప్రయత్నిస్తుండగా శనివారం ఉదయం 8 గంటలకు చిట్యాల పోలీసులు వారిని అరెస్టు చేసి వారి వద్ద నుండి కేజీన్నర గంజాయి ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకొని కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు .వారిని అరెస్టుకు సహకరించిన హెడ్ కానిస్టేబుల్స్ పాషా, మధు, మల్లేష్, కానిస్టేబుళ్లు ఖలీమ్, నాగరాజు, గణేష్ లను ఎస్పీ అభినందించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో నార్కట్‌పల్లి సీఐ కె .నాగరాజు ,చిట్యాల ఎస్ఐ ఎస్.ధర్మ తదితరులు పాల్గొన్నారు.

రూ.68 కోట్లతో గీత కార్మికుల సంక్షేమం ఎలా ?

● కేజీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎం)



చేతివృత్తులలో అత్యంత ప్రమాదకరమైన గీత వృత్తిని నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న గీత కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కేవలం రూ.68 కోట్లు మాత్రమే ప్రకటించి, రాష్ట్రంలో అధిక శాతం ఉన్న గీతా కార్మికుల సంక్షేమం, వారి అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు గౌడ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం మండల కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం మండల ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గీత కార్మికుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం పునరాలోచించి బడ్జెట్ పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని గీత కార్మికుల సేఫ్టీ కిట్టుల కోసమే రెండు వందల కోట్లు కావాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో తాటి, ఈత నీరా ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేసి కల్లుగీత కార్మికులయువతి, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. గత బడ్జెట్లో కేటాయించిన డబ్బులు కూడా నేటి వరకు విడుదల చేయలేదని, ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు అట్టి డబ్బులను విడుదల చేయాలనిడిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు మల్లేష్ సంఘంమండల గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ మండలఅధ్యక్షులురంగ సత్యనారాయణ మండల ఉపాధ్యక్షులు పంజాల నరసయ్య సారా ఐలయ్య జిల్లా నాయకులు తాళ్లపల్లి అంజయ్యత దితరులుపాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణం చేపట్టాలి

సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

మున్సిపల్ పట్టణ కేంద్రంలో ఇంద్రనగర్ నాలుగో వార్డులో గల కాలనీలో అండర్ గ్రౌండ్ నిర్మాణం చేపట్టాలని శనివారం పోచంపల్లి మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన నినాదాలు చేస్తూ అనంతరం కమిషనర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం ఓపెన్ డ్రైనేజీ గా ఉన్న డ్రెయినేజీని అండర్ గ్రౌండ్ నిర్మాణం చేపడతామని మరమ్మతుల కోసం తోవివదిలేయడం వల్ల దుర్వాసన రావడం వల్ల కాలనీవాసులు ఇబ్బంది పడుతూ మురుగునీరు మొత్తం గోడలు నిమిత్తంతో ఇల్లు మొత్తం దుర్వాసన వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే నాలుగో వార్డులో డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేయగా కమిషనర్ వెంటనే సానుకూలంగా స్పందించి సోమవారం సమస్యను పరిశీలించి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వీరితోపాటు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య వడ్డేపల్లి యాదగిరి షాహిద్ అలీ పొదగాల అనసూయ సాయి సంపత్ సుధాకర్, నారి రాజు నల్ల బాలయ్య మూటపురం లక్ష్మి పాల్గొన్నారు.

తప్పు ఎవరిదో.. ? బాధ బాటసారులది

● ఎవరూ పట్టించుకోరు.. ఇదేమని ప్రశ్నించరు
● రోడ్డుపై పడిన కంకర రాళ్లు

నవతెలంగాణ-రామన్నపేట



అందరూ తమ బాధ్యతను విస్మరిస్తున్నారు. నాకెందుకులే అనుకునే వారే ఎక్కువ. ప్రశ్నించడం మర్చిపోయారు. నిందించడం అలవాటు చేసుకున్నారు. ఎవరికి ఏమైతే నాకేంటి నా పని అయిపోతే చాలు అనుకునేవారు ఎక్కువైపోతున్నారు. దీంతో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొక తప్పడం లేదు. ప్రజలు నడిచే రోడ్ల పైన కంకర రాళ్లు పడినా, గుంద్రాలు పడినా, జంతువుల కళేబరాలు, ముండ్ల కంప పడిఉన్నా తీసేవారు లేరు. బాధ్యతతో సంబంధిత అధికారులకు తెలిపి తీపించే బాధ్యతను కూడా మర్చిపోతున్నారన్న విమర్శ సర్వత్ర వ్యక్తం అవుతోంది. మండల కేంద్రంలో గత కొన్నాళ్లుగా ఎక్కడో ఒకచోట రోడ్డుపైన 20 ఎంఎం, 40 ఎంఎం కంకర రాళ్లు పడి ఉంటున్నాయి. రామన్నపేట పట్టణ శివారులోని చిట్యాల రోడ్డులో ఉన్న కంకర మిల్లు నుండి మండలంలోని వివిధ గ్రామాలకు ట్రాక్టర్ల ద్వారా తీసుకెళ్తున్న సందర్భంలో రోడ్లపైన అక్కడక్కడ ట్రాక్టర్‌పై నుండి కంకర పడిపోతుండడంతో అది వాహనదారులకు, బాటసారులకు, ప్రజలకు ఇబ్బందిగా మారుతోంది. భారీ వాహనాల టైర్లు ఆ కంకరపై నుండి వెళ్లినప్పుడు ఆ కంకరరాళ్లు దుకాణాలలోకి దూసుకెల్లడం, బాటసారిలకు తాకడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ద్విచక్ర వాహనదారులు స్లిప్పయి ప్రమాదాల బారిన పడిన సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. డస్ట్ తీసుకెళ్తున్న సందర్భంలో గాలికి లేచి ద్విచక్ర వాహనదారుల కళ్లల్లో పడి వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ట్రాక్టర్లు నడిపేవారు ఓవర్ లోడుతో కంకర, డస్ట్ తీసుకెళ్తున్న సందర్భంగా రోడ్డుపై కంకర, డస్ట్ పడుతున్న పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. కంకర మిల్లు యాజమాన్యం ఓవర్ లోడు కంకర, డస్ట్ పోయొద్దని, పైకప్పు తాటిపత్రి కప్పుకుని తీసుకొని వెళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అయిన నేపథ్యంలో శనివారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిదిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు పదవ తరగతి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు తదితర మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్ష ల నిర్వహణ పైన చీఫ్ సూపరింటెండెంట్ కి పలు సూచనలు చేశారు. ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా, పక్కాగా పరీక్షలు జరిపించాలని సూచించారు.

సబ్ జైల్ ఖైదీలతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ముఖాముఖి

నవతెలంగాణ-భువనగిరి

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు భువనగిరి సబ్ జైలును శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా , జైలులోని ఖైదీలతో ముఖాముఖి జరిపి ఖైదీల కేసులలో అర్హులైన వారికి న్యాయ సహాయం, కోర్టుకు హాజరు తీరు సమీక్షించారు. జైలులో వారికి కల్పిస్తున్న వసతులను పరిశీలించారు. జైలు సూపరింటెండెంట్ నెహ్రూకు తగు సూచనలు చేసారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తితో పాటు సంస్థ కార్యదర్శి వి. మాధవిలత ఉన్నారు.

నరసింహుని సన్నిధిలో దానం నాగేందర్


నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని శనివారం ఖైరతాబాద్ ఎంఎల్ ఏ దానం నాగేందర్ దర్శించుకున్నారు. ముందుగా కొండ పైకి చేరుకున్న ఆయన కు మాజీ ఎంపీటీసీ కర్రే విజయ వీరయ్య ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం కార్యనిర్వాహణాధికారి ఏ భాస్కర్ రావు ఆధ్వర్యములో దర్శన ఏర్పాట్లు నిర్వహించారు. దర్శనానంతరము అర్చకులు వేదాశీర్వచనం చేయగా అధికారులు ప్రసాదము అందజేశారు.

విద్యుద్ఘాతంతో మూగజీవాలు మృతి


నవతెలంగాణ-వలిగొండ రూరల్



విద్యుద్ఘాతంతో రెండు దూడలు, రెండు గొర్రెలు మృతిచెందిన ఘటన మండలంలోని మాందాపురంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామస్థులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మాందాపురంకు చెందిన రైతు ఆవుల రాంమూర్తి తన వ్యవసాయ బావివద్ద పశువుల కొట్టంలో శుక్రవారం రాత్రి రెండు దూడలు, రెండు గొర్రెలను కట్టేసి ఇంటికి వెళ్లారు. రోజుమాదిరిగా శనివారం ఉదయం అక్కడికి వెళ్లేసరికి అక్కడే ఉన్న విద్యుత్ వైరుతో ప్రమాదవశాత్తు వాటికి తగిలి విద్యుత్ ఘాతానికి గురై రెండు దూడలు, రెండు గొర్రెలు మృతి చెందాయి. సుమారుగా వాటి విలువ 50 వేల వరకు ఉంటుందని రైతు తెలిపారు. ప్రభుత్వ పరంగా రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

రవాణా శాఖ మంత్రి ప్రభాకర్‌ను కలిసిన ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ నియోజకవర్గ కేంద్రమైన నకిరేకల్‌లో ప్రజా అవసరాల నిమిత్తం నకిరేకల్ పోలీసు స్టేషన్ ను ప్రస్తుతం ఉన్న బస్టాండ్ లోకి, అక్కడ ఉన్న బస్టాండ్ ను నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో ఉన్న పోలీసు స్టేషన్ ప్రాంతానికి తరలించి అభివృద్ధి చేయుటకు అవసరమయ్యే నిధులు మంజూరు చేయాలని కోరుతూ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి విన్నవించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి ఉన్నారు.

గ్రామాల్లో సమస్యలను పరిష్కరించండి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-నకిరేకల్



గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కొప్పుల అంజయ్య డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని మంగళపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) ప్రజా పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న మురికి కాలువలు రెండేళ్లుగా శుభ్రం చేయక దుర్వాసన వెదజల్లుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి పనుల వద్ద కనీస వసతులు లేక కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూలీలకు రోజువారి రూ. 70 మాత్రమే వస్తుందని, రోజుకు? 200 ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పైల్ల లింగయ్య, మాజీ సర్పంచి దోరేపల్లి ఎల్లయ్య, శాఖ కార్యదర్శి మర్రి ఎల్లయ్య, సహాయ కార్యదర్శి బోస్క ఎసులు, నర్సింగ్ జ్యోజి, మూల వెంకటయ్య, పుట్ట రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠ్య పుస్తకాలు పక్కదారి

నవతెలంగాణ-మర్రిగూడ

ప్రభుత్వ ఉచిత పాఠ్యపుస్తకాలు పక్కదారి పడుతున్న సంఘటన శనివారం మండలంలోని దామెర భీమనపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.మునుగోడు నియోజకవర్గ విద్యార్థి ఉద్యమ నాయకులు గ్రామ మాజీ ఎంపీటీసీ సిలువేరు విష్ణు తెలిపిన వివరాల ప్రకారం దామెర భీమనపల్లి ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సోషల్ ఉపాధ్యాయుడు శనివారం మధ్యాహ్నం 12:30 లకు విధులు ముగించుకుని వెళుతున్న సమయంలో తన కారులో ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేసిన పాఠ్యపుస్తకాలను డంపు చేసి తీసుకెళ్తున్నాడనే సమాచారం మాజీ ఎంపిటిసి విష్ణుకు తెలియడంతో ఆయన అందుబాటులో లేని కారణంగా ఈ విషయాన్ని గ్రామ యువకులకు చేరవేశారు.వెంటనే యువకులు కారును అడ్డగించి కారులోని పాఠ్యపుస్తకాలను చూసి ఉపాధ్యాయుని తీరుపై ఆగ్రహం వ్యక్తం చేయటంతో ఆ ఉపాధ్యాయుడు తిరిగి ఆ పుస్తకాలను పాఠశాలకు తీసుకొచ్చాడు.ఈ విషయంపై విద్యార్థి నాయకులు,మాజీ ఎంపీటీసీ సిలువేరు విష్ణు మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పవలసిన ఉపాధ్యాయులే ఇలాంటి అసంఘటిత చర్యలకు పాల్పడడం హేయమైన చర్యని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న ఇలాంటి ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులను కోరారు.

చండూరులో జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటు చేయాలి

● జిల్లా ప్రధాన న్యాయమూర్తికి న్యాయవాదుల వినతి

నవతెలంగాణ-చండూరు

చండూరులో జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఆ ప్రాంత న్యాయవాదులు నల్లగొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. నాగరాజు కి వినతి పత్రం అందజేశారు. గత 20 ఏళ్ల క్రితం చండూరుకు కోర్టు మంజూరైనప్పటికీ నేటికీ ఏర్పాటు కాలేదని, నాంపల్లి, మర్రిగూడ మండలాలకు చెందిన ప్రజలు దేవరకొండ వరకు, గట్టుప్పల, మునుగోడు, చండూరు ప్రజలు నల్గొండ వరకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గుర్రం వెంకటరెడ్డి, డోలే నర్సాజి, అయితగోని లాల్ బహదూర్ గౌడ్ , బొమ్మరబోయిన వెంకన్న, భువనగిరి రవి,ఆవుల ప్రేమ్ సుందర్, గంజి వెంకటేశ్వర్లు, ఏలే గీత, బరిగెల నగేష్, మోర ప్రవీణ్ కుమార్, రమేష్, బొబ్బల స్వామి నాద్, బరిగెల వెంకటేష్, రవి, ఏల వెంకటేశ్వర్లు, భావన ఋషి, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

మురుగుకాల్వలను శుభ్రం చేయాలి

నవతెలంగాణ-చిట్యాల

మండలం లోని గుండ్రాంపల్లి గ్రామంలో జాతీయ రహదారికి ఇరువైపులా మురికి కాల్వలను శుభ్రం చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడలనిసీపీఐ(ఎం) మండల సహాయ కార్యదర్శి కత్తుల లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆ పార్టీఆధ్వర్యంలో సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురికి కాల్వ నిర్మాణాలు సరిగ్గా లేకపోవడం మూలంగా వర్షాలు వచ్చినప్పుడు మురుగునీరు చేరి దోమల కారణంగా ప్రజలకు వివిధ రోగాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం జూలై 8వ తేదీన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గుండ్రాంపల్లి గ్రామానికి వచ్చిన సందర్భంలో మురికి కాల్వ నిర్మాణం చేపట్టాలని వినతి పత్రం అందజేయగా వెంటనే నిర్మాణాలు చేపడతానని హామీ ఇచ్చి నేటికీ నిర్మించలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గుండ్రాంపల్లి గ్రామ శాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య, మారగోని మారయ్య, బత్తుల నరసింహ, కోయగూర మారయ్య, రాచకొండ ఐలయ్య, కంకల సత్యమ్మ, మమత, బండ మంగమ్మ లక్ష్మి ప్రసన్న, నవీన్, బొడిగె వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

సీఐ ఆదిరెడ్డికి సన్మానం

నవతెలంగాణ-చండూరు



నూతనంగా వచ్చిన చండూర్ సిఐ ఆదిరెడ్డికి శనివారం కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి షాలుతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు అనంత చంద్ర శేఖర్ గౌడ్ ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచులు కోడి గిరిబాబు, కల్మికొండ జనార్దన్, నల్లగంటి మల్లేష్, సంకోజు బ్రహ్మం,కారింగు రామూర్తి, గండూరి జనార్దన్, ఇరిగి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-నకిరేకల్



అసంఘటిత రంగ కార్మికుల చలో హైదరాబాద్ కార్యక్రమానికి శుక్రవారం వెళ్లకుండా చేసిన అక్రమ అరెస్టులకు నిరసనగా సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం నకిరేకల్ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఒంటెపాక వెంకటేశ్వర్లు మాట్లాడారు. మహా ధర్నాను అడ్డుకునేందుకు ప్రభుత్వం సిఐటియు నాయకులను ఎక్కడికి కక్కడ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడం ప్రభుత్వ నిరంకుశపాలనకు నిదర్శనమన్నారు. కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కార్మిక వ్యతిరేకంగా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తుందన్నారు. 44 కార్మిక చట్టాలను రద్దుచేసి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు తాడువాయి రాములు, సూరారపు వీరయ్య, బాత్క సైదులు, వెంటపాక నాగార్జున, జిల్లా నరసింహ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల అరెస్టు అప్రజాస్వామికం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



శాంతియుతంగా అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని, బీఆర్ఎస్ యూత్ నాయకులు చేపడితే ఆలేరు పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం అప్రాజస్వామికమని బీఆర్ఎస్ యువజన నాయకులు జింకల రామకృష్ణ అన్నారు. పట్టణంలో శనివారం పోలీసులు అసెంబ్లీ ముట్టడి నిరోధించేందుకు యూత్ సభ్యులను ముందస్తు అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ యూత్ నాయకులను పక్కలో నుండి నిద్ర లేవక ముందే వారి ఇళ్లలోకి వెళ్లి ముందస్తు అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని అన్నారు. భారత రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సమాజంలోని ప్రతి వ్యక్తికి నిరసన తెలిపే స్వేచ్ఛను కల్పిస్తే, ఆ స్వేచ్ఛ హక్కును కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తుందని మండిపడ్డారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలు మాట్లాడడానికి స్వేచ్ఛ లేదు, నిరసన తెలిపే స్వేచ్ఛ లేదు ,ఇదేనా ప్రజా పాలన అంటే అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై టిఆర్ఎస్ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో అరె పాండు, కే నాగరాజు, జమాల్ ,ప్రశాంత్, బాలరాజు , సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

23 న దేవరకొండలో రైతు సంఘం జిల్లా మహాసభ

నవతెలంగాణ-మిర్యాలగూడ

రైతుల సమస్యల పరిష్కారమే ఎజెండగా రైతు సంఘం మహాసభ జరుగుతుందని రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 23న దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి జిపి రెడ్డి గార్డెన్లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం 15వ మహాసభ జరుగుతుందని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు చేసిన ఘన చరిత్ర ఆల్ ఇండియా కిసాన్ ఏఐ కెఎస్ ఉందన్నారు. ప్రపంచీకరణ. ప్రైవేటీకరణ. సరళీకరణ రైతు వ్యతిరేక విధానాలతో వ్యవసాయ రంగాన్ని కేంద్ర ప్రభుత్వం తాకట్టు పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగ సమస్యల పరిష్కారం కోసం స్వామినాథన్ కమిషన్ సూచనలు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని మండిపడ్డారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. మహాసభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ. ఎమ్మెల్సీ, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదగిరిరావు హాజరవుతారు అన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని మంత్రికి వినతి

నవతెలంగాణ-అడ్డగూడూరు



యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం వెల్దేవి గ్రామానికి బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ.. రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి వినతి పత్రం అందించడం జరిగింది. హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రాచకొండ సతీశ్ గౌడ్ ఆధ్వర్యంలో కుంభం నరేందర్ గౌడ్ తదితరులు మంత్రిని కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేయగా.. సానుకూలంగా స్పందించి, వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. మా విజ్ఞాపనకు స్పందించి, బస్సు సౌకర్యం కల్పిస్తామని హామి ఇచ్చిన మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఒరిగిన విద్యుత్ స్తంభాలు-ప్రమాదానికి సూచికలు..!

- ఏఎంఆర్పీ కాలువ పక్కన కొత్త గూడెం వ్యవసాయ భూముల్లో ఒరిగిన స్తంభాలు
- పట్టించుకోని ట్రాన్స్ కో అధికారులు
- భయాందోళనలో రైతులు

అసలే రైతులకు పని కాలం వేసవి ప్రారంభమై 20 రోజులు అవుతుంది. ఇకపై ఈదురు గాలులు వచ్చే సమయం ఆసన్న మవుతుంది. గతంలో తుఫాన్ గాలికి ఒరిగిన విద్యుత్ స్తంభాలు ప్రమాదాలకు నిలయంగా మారాయి. ఎప్పుడు ఏ విద్యుత్ స్తంభం పడి ప్రమాదం జరుగుతుందోనని రైతులు, ప్రజలు భయాందోళన చెందుతున్నారు.



నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం నాగార్జున సాగర్ ప్రధాన రహదారి తుంగతుర్తి స్టేజీ సమీపంలో ని ఏఎంఆర్పీ డిస్ట్రిబ్యూటరీ కాలువ కొత్తగూడెం వెళ్లే మట్టిరోడ్డు పక్కన వ్యవసాయ భూముల్లో ఏర్పాటు చేసిన కరెంటు స్తంభాలు ఒకటి కాదు, రెండుకాదు ఏకంగా 5 విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయి కూలిపోవటానికి సిద్ధంగా ఉన్నా అధికారులు కన్నెత్తి చూడటం లేదని ప్రజలు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వ్యవసాయ పనుల్లో కూలీలు వందల సంఖ్య లో పనులు చేస్తుంటారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని అక్కడి రైతులు ఆందోళన చెందుతున్నారు. అంతే గాక ఆప్రాంతం రైతులు మిర్చిని కల్లాలలో పోసి రాత్రి పగలు అంతా అక్కడే వుంటున్నారు. రాత్రి సమయంలో అక్కడే పడుకుంటున్నారు. ఏ మాత్రం ఈదురు గాలులు వీచినా సమస్య మరింత ప్రమాద కరంగా మారే అవకాశముంది. మండల పరిధిలో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంది. విద్యుత్ స్తంభాలు ఒరిగిపోవటంతో తీగలు చేతికి అందేలా వేలాడుతున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని ఆయా గ్రామాలు వ్యవసాయ ఆధారితం కావటంతో తరుచుగా ట్రాక్టర్లతో గడ్డిని ఈర హదారుల గుండా రవాణా చేస్తుంటారు. దీంతో విద్యుత్ వైర్లు గడ్డి ట్రాక్టర్‌లకు తగిలి ప్రమాదాలు చోటుచేసుకుంటాయని పేర్కొంటున్నారు.గతంలో నాయినవాని కుంట చెరువు సమీపంలో ప్రమాదం గడ్డి ట్రాక్టర్ కు కరెంటు వైర్లు తగిలి అగ్నిప్రమాదం జరిగింది. అదృష్టవ శాత్తు ప్రాణనష్టం జరగకపోవటంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఇలాంటి సంఘటనలు మండలంలో అనేకం చోటుచేసుకున్నాయి. ఇప్పటికైనా విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులు దీనిపై దృష్టిసారించి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఒరిగిన కరెంటు స్తంభాలను మంచిగా వేయాలి

కత్తి వెంకట్ రెడ్డి (రైతు -కొత్త గూడెం)

మాకు అక్కడ అరేకరాలలో మిర్చి సాగు చేశాను. మా పంట పొలం లో రెండు కరెంటు స్థంబాలు వరిగి పోయాయి. కరెంటు తీగలు కిందికి వేలాడు తున్నాయి. నిత్యం వ్యవసాయ పనులు చేసుకుంటూ ఉంటాము. మిర్చి ఆరబోసి రాత్రి సమయంలో అక్కడే పడుకుంటున్నాము. ఈదురు గాలలకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో నని భయందోళన చెందుతున్నాము. ట్రాన్స్ కో అధికారులు విద్యుత్ స్టంభాలు బాగుచేయాలి. లేకుంటే ప్రమాదం జరిగే అవకాశం వుంది.

వర్షాకాలం వస్తే సమస్య మరింత జటిలంగా ఉంటుంది

రైతులు మాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు

ట్రాన్స్‌కో ఏఈ దాసయ్య, పెద్దవూర

ఏ ఎమ్ ఆర్పీ కాలువ నాయిన తుంగతుర్తి స్టేజి పక్కన కొత్తగూడెం రైతుల పంట పొలాల్లో కరెంటు స్థంబాలు ఒరిగినట్లు మాకు ఎలాంటి సమాచారం రాలేదు. వెంటనే ట్రాన్స్ కో అధికారులము పరిశీలించి ఒరిగిన కరెంటు స్థంబాలను మంచిగా ఏర్పాటు చేస్తాము. రైతులు ఎలాంటి ఆందోళన చెంద వద్దని తెలిపారు.

ప్రత్యేకాధికారులతో కుంటుబడిన అభివృద్ధి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ప్రజాపాలనలో ప్రత్యేక అధికారుల ఏర్పాటుతో గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం అన్నారు. ఆలేరు మండలం ముఖ్య నాయకుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో గ్రామాల్లో అనేక సమస్యలు పేరుకుపోయాయన్నారు. పారిశుద్ధ్యం పడకేసిందని, వీధి లైట్లు, పరిశుభ్రత లేక కుక్కలు, కోతుల బెడదతో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పటేల్ గూడెం శ్రీనివాసపురం గ్రామాలలో త్రాగునీరు లేక, గ్రామపంచాయతీ నుండి మిషన్ భగీరథ వాటర్ సప్లై లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, వెంటనే అధికారులు పట్టించుకుని నీటి ఎద్దడిని తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు లేక గ్రామాల పరిస్థితి అస్తవ్యస్తంగా ఉన్నదని, తక్షణమే ప్రభుత్వం పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, మండల కార్యదర్శివర్గ సభ్యులు జూకంటి పౌలు, నల్ల మాస తులసయ్య, మండల కమిటీ సభ్యులు మిట్ట శంకరయ్య, అందె అంజయ్య, చౌడబోయిన యాదగిరి పాల్గొన్నారు.

ఆరోగ్య ఉప కేంద్రాన్ని పీహెచ్‌సీగా మార్చాలి

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా అభివృద్ధి చేసి 24 గంటల వైద్య సదుపాయం అందించాలని సీపీఐ(ఎం) మండల నాయకులు మీర్ ఖాజా అలీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని ఇంద్రపాలు నగరం గ్రామంలో ఆ పార్టీ ప్రజా చైతన్య పాదయాత్రలో భాగంగా సమస్యలతో కూడిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంద్రపాలనగరం గ్రామం మండలంలోనే రామన్నపేట తర్వాత పెద్ద గ్రామపంచాయతీగా ఉందఅన్నారు. ఇక్కడ అనేక సమస్యలు ఉన్నాయన్నారు. గ్రామంలో ప్రస్తుత ఆరోగ్య ఉపకేంద్రంగా ఉన్న దానిని పిహెచ్సిగా మార్చి ఎంబిబిఎస్ డాక్టర్ని నియమించి 24 గంటల వైద్య సదుపాయం అందించాలని, మూసి కాలుష్యపు నీటికి ప్రత్యామ్నాయంగా కాళేశ్వరం గోదావరి జలాలతో గ్రామ చెరువును నింపాలని డిమాండ్ చేశారు. గ్రామంలో 127 ఏండ్ల క్రితం నిర్మించినటువంటి ఆసిఫ్ నహార్ కాలువపై ఉన్నటువంటి బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుందన్నారు. దాని స్థానంలో నూతన బ్రిడ్జిని నిర్మించాలని, చెరువు కాలువపై ఉన్న తూముల స్థానంలో నూతన తూములు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి గన్నెబోయిన శ్రీనివాస్ సహాయ కార్యదర్శి కొంగరి నరసింహ, నాయకులు కంటేశ్వర్ రమేష్, కొమగోని అశోక్, రాధారపు మల్లేశం, వెలకుర్తి జానా చారి, పెండల శేఖర్, భువనగిరి శ్రీనివాస్, వెలకుర్తి రామాచారి, నాగు నరసింహ తదితరులు ఉన్నారు.

పేద విద్యార్థినికి స్కూల్ ఫీజు చెల్లింపు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని విజ్ఞాన్ హైస్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న పేద విద్యార్థి రాచమల్ల ఆలేఖ్య ఫీజు చెల్లించలేక పోవడంతో పదవ తరగతి పరీక్షలు రాయలేని పరిస్థితి తెలుసుకున్న యువ టీం కన్వీనర్ సూదగాని రాజు రూ.32,500 చెల్లించి పరీక్షలకు మార్గం సుగమం చేశారు. ఫీజుకి సంబంధించిన చెక్‌ని స్కూల్ కరెస్పాండెంట్ పడిగల పురందర్ రెడ్డికి అందించారు. ఇక ముందు కూడా ఆర్థిక ఇబ్బందులు పడుతున్న బాగా చదివే పేద విద్యార్థులకు యువ టీం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ టీం సభ్యులు పచ్చిమట్ల రాజు, పొత్నక్ సన్నీ, జంగిటి వరుణ్ పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలం చెందిదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి విమర్శించారు. శనివారం మండల కేంద్రంలోని జై హింద్ ఫంక్షన్ హాల్లో అపాచీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడు,భాస్కర నరసింహ గౌడ్, జక్కర్తి బిక్షం, నందగిరి జగత్ కుమార్, బండమీది కిరణ్, సంపతి సుధాకర్ రెడ్డి, కట్కూరి వెంకటేశం గౌడ్, కోడూరి బీరప్ప, అంబోతు హతీరామ్ నాయక్,గూడూరు ఇంద్రసేనారెడ్డి,నర్రి నరసింహ, ఆత్కూరి రాములు, జక్కర్తి నరసింహ,గోధుమగడ్డ వెంకట్ రెడ్డి, ఎలిజాల శీను,ఏనుగు బుచ్చిరెడ్డి,బద్దం యాదయ్య గౌడ్, వీరమల్ల జంగయ్య గౌడ్ సురపల్లి శివాజీ, గుండె మల్లేష్ యాదవ్,కొర్ర నరేందర్ నాయక్ పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్లలో తనిఖీ



నవతెలంగాణ-భువనగిరి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక పిసిపిఎన్‌డిటి డ్రైవ్ ద్వారా యాదాద్రి భువనగిరి జిల్లాలో పలు స్కానింగ్ సెంటర్లను శనివారం తనిఖీ చేశారు. రామన్నపేటలోని సామాజిక ఆరోగ్య కేంద్రము మరియు విజయలక్ష్మీ హాస్పిటల్, వలిగొండలోని జననీ మెటర్నిటీ హాస్పిటల్ మరియు ఆలేర్ నందు సామాజిక ఆరోగ్య కేంద్రము మరియు శ్రీ మిత్ర స్కాన్నింగ్ సెంటర్లను మొత్తం 5 స్కానింగ్ సెంటర్లను, హాస్పిటల్‌లలో తనిఖీలు నిర్వహించారు. స్కానింగ్ సెంటర్లో యాక్ట్ 1994 ప్రకారం అతిక్రమనలు, ఉల్లంఘనలు జరిగినట్లు రికార్డ్ డాక్యుమెంటేషన్ సరిగ్గా నిర్వహణ చేయడం లేదని పర్యవేక్షణ అధికారి గుర్తించారు వారికి నోటీసులు అందజేసి 15 రోజులు సరి చేసుకోవాలని సూచించారు ఈ తనిఖీలలో నోడల్ అధికారి డాక్టర్ ఎల్ యశోద, హెచ్ ఓ డి డాక్టర్ మాలతి, రెవెన్యూ డిపార్ట్మెంట్ లావణ్య, డిప్యూటీ డెమో అంజయ్య, వసంత పాల్గొన్నారు.

'చెరువు కట్టపై కంపచెట్లను తొలగించాలి'

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



నందనం చెరువు కట్టపై కంప చెట్లను తొలగించి చెరువు అలుగు భాగము నుండి చివరివరకు గ్రామ రైతులు వృత్తిదారులు తమ పంట పొలాల దగ్గరికి వెళ్లడానికి రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, పల్లెర్ల అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ(ఎం) పోరు బాటలో కార్యక్రమంలో భాగంగా నందనం చెరువును పరిశీలించి మాట్లాడారు. గతంలో చెరువు అలుగుకట్టపై నుండి, కట్టకింది భాగం నుండి రైతులు, వ్యవసాయ కూలీలు, గీత కార్మిక కార్మికులు, మత్స్య కార్మికులు, వివిధ వృత్తులకు చెందిన వారు తమ బావుల దగ్గరికి, పంటపొలల దగ్గరికి, వృత్తిదారులు తాడిచెట్లు ఎక్కడానికి వివిధ పనుల రీత్యా పోవడానికి బాట ఉండేదని అన్నారు. రైతులు తమ పొలాలకు పోవడానికి రెండు కిలోమీటర్ల దూరం పోయి తిరిగి రావలసి వస్తుందని దానివల్ల రైతులు, వృత్తిదారులు, వ్యవసాయ కూలీలు ఇబ్బందులను పరిష్కరించి చెరువు కట్టపైన, కింది భాగమున కంప చెట్లు తొలగించి ఈత, ఖర్జూర, వేప, తుమ్మ, మేడి చెట్లను పెంచుటకు ప్రభుత్వం బాధ్యత తీసుకొని హరితవనం కార్యక్రమంలో చెట్లు నాటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలపై డివిజన్ ఇంజనీరింగ్ ఇరిగేషన్ శాఖ అధికారి లావణ్య వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యుడు ఏదునూరి మల్లేష్ , మండల కమిటీ సభ్యుడు కొండపురం యాదగిరి, శాఖ కార్యదర్శి కొల్లూరు సిద్ది రాజు, రైతు సంఘం మండల నాయకులు సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, రైతులు నిమ్మల రమేష్, కడమంచి గోపాల్‌లు పాల్గొన్నారు.

శిరసనగండ్ల లో సీపీఐ(ఎం) పోరుబాట



నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని శిరసనగండ్ల గ్రామం లోని ఎస్సీ, బీసీ కాలనీలలో లో శనివారం సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల తో మాట్లాడుతూ శిరసన గండ్ల ఎస్సీ కాలనీలో ఎల్లమ్మ గుడి నుంచి ట్యాంకు దాకా సీసీ రోడ్డు వేయాలని, ఎన్న గూడెం వరకు రోడ్డు ప్రమాదకరంగా ఉన్నదని తెలిపారు. కనీసం నడవడానికి కూడా కూడా ఇబ్బందికరంగా ఉందని,ఈ రోడ్డు తారు రోడ్డు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు దూరపల్లి మల్లయ్య, శాఖ కార్యదర్శి తుడుం వెంకటయ్య,కమిటీ సభ్యులు సైదులు, శంకరమ్మ, బాష్పాక గిరి,దోరేపల్లి శంకరయ్య వెంకటయ్య,నాగయ్య,సైదులు,తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనది

- ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల వేణారెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని, ముస్లింలు ఎంతో నిష్టతో నెలంతా దీక్షలు చేస్తారని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల వేనారెడ్డిలు అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక బాలాజీనగర్‌లోని మదీనా మసీద్‌లో కాంగ్రెస్ నియోజకవర్గ యువజన అధ్యక్షులు కరిముల్లా జావిద్ బేగ్ ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ విందులో వారు పాల్గొని మాటాడారు. ముస్లింలు భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు అభి మౌలానా, జహీర్, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి,గోదాల రంగారెడ్డి,బొజ్జ సంజయ్,చెంచల నిఖిల్ నాయుడు,రాపర్తి శ్రీనివాస్, అయుబ్ ఖాన్,బషీర్,గౌస్, సాజిత్,మున్నుసిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పదోతరగతి ప్రశ్నాపత్రం లీకేజీలో డీఈఓ వాటా ఎంతో ?

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

నవతెలంగాణ-క్లాక్‌టవర్

పదో తరగతి ప్రశ్నా పత్రం లీకేజీలో డీఈఓ వాటా ఎంతో చెప్పాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేశ్, ఖమ్మంపాటి శంకర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థుల జీవితాలను ఏమాత్రం పట్టించుకోకుండా ప్రైవేట్ పాఠశాలలకు తొత్తుగా వ్యవహరించి కేవలం ధనార్జన ధేయంగా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. నల్లగొండ జిల్లా డీఈవో అవినీతి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల జీవితాలను రోడ్డుపాలు చేసి కేవలం ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ము కాస్తు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న డీఈఓను తక్షణమే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. గతంలో నల్గొండ జిల్లా డీఈఓపై అనేక అవినీతి అక్రమాలపై పత్రికల్లో మీడియాలో వచ్చిన ఏమాత్రం పట్టించుకోకపోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఎంత మానిటరింగ్ చేసినా జిల్లా కలెక్టర్ ,ఎస్పీ ఆదేశాలను బేఖాతరు చేస్తూ నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరించారని పేర్కొన్నారు. నకిరేకల్ లో మాత్రమే వెలుగులోకి వచ్చింది వెలుగులోకి రాని అన్ని నియోజకవర్గాల్లో పేపర్ లీకేజీల లో డీఈవో వాటా ఎంతో చెప్పాలని డిమాండ్ చేశారు. కొన్ని నియోజకవర్గ కేంద్రాలలో ఎంఈఓ లు ప్రైవేట్ ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు మందు విందు ,బిర్యాని దావతులు చేస్తూ ప్రైవేట్ పాఠశాలల వాళ్ళు ఇచ్చే తాయిళాలకు ఆశపడి ఎంతో కష్టపడి చదివిన విద్యార్థుల జీవితాలను రోడ్డుపాలు చేస్తున్న డీఈఓ ను తక్షణమే సర్వీస్ నుంచి రిమూవ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు.

అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

నవతెలంగాణ-అడ్డగూడూరు

అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్రంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి నుండి ఎట్లాంటి కార్యక్రమం పిలుపులేకున్నా జిల్లా వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శాంతి కుమార్ (అడ్డ గూడూరు)లో, జిల్లా సహాయ కార్యదర్శి లోకేష్(ఆత్మకూరు ఎం),లో వలిగొండ, ఆలేర్ ,మోత్కూరు మండల లో మరియు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నాయకులను అర్ధరాత్రి ఇళ్లల్లో చొరబడి అరెస్టు చేయడం అప్రజస్వామికమని ఏఐఎస్ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శిగా ఉప్పల శాంతి కుమార్ ఈ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 14 నెలలు గడుస్తున్నా విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయకుండా ప్రభుత్వ విద్యారంగాన్ని భ్రష్టు పట్టించి ప్రైవేట్ ,కార్పొరేట్ శక్తులను పెంచి పోషించే విధంగా చేస్తున్నారని అన్నారు. అరెస్టు చేసిన నాయకులను బెషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

యాదాద్రి భువనగిరిలో వర్షం

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలోని 17 మండలాల్లో శుక్రవారం రాత్రి నుండి శనివారం తెల్లవారుజాము వరకు ఒక మోస్తారు వర్షం కురిసింది. భువనగిరి, యాదగిరిగుట్ట, బొమ్మలరామారం మండలాల్లో రెండు నుంచి మూడు సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. వర్షం కురవడంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడ్డది. జిల్లాలో 50 శాతం పంటలు ఎండిపోయాయి. కొద్దో గొప్పో ఉన్న పంటలు ఎండిపోతున్న కాలంలో వర్షాలు రావడంతో రైతులు ఆనందం వ్యక్తపరిచారు.

కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని వివిధ గ్రామాలలో వివాహాలు జరిగిన యువతులకు ప్రభుత్వం నుండి మంజూరైన 86 కల్యాణ లక్ష్మి చెక్కులను నాంపల్లి తహసిల్దార్ గుగులోతు దేవ సింగ్ లబ్ధిదారులకు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, పూల వెంకటయ్య, ఏరెడ్ల నారాయణరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సయ్యద్ గఫార్, పానగంటి వెంకటయ్య, అంగిరేకుల పాండు, నక్క మురళి, కామిశెట్టి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



వయోవృద్ధులు, వికలాంగుల ప్రత్యేక ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా అధికారులు, ఆర్డీవోలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన వయో వృద్ధులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో ఆమె (74) మంది దివ్యాంగుల ద్వారా దరఖాస్తులను స్వీకరించారు. ఈ దరఖాస్తులలో గతంలో జారీచేసిన సదరం సర్టిఫికెట్లను ప్రీ అసెస్మెంట్ చేయించాలని ,పెన్షన్లు మంజూరు చేయాలని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని వికలాంగులు దరఖాస్తులు చేసుకోగా, వయోవృద్ధులు తమ పిల్లల నుండి పోషణ భత్యం ఇప్పించాలని, తల్లిదండ్రులను చూసే విధంగా ఇదివరకు ఇచ్చిన ఉత్తర్వులు అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తులు సమర్పించారు. దరఖాస్తుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక ప్రజావాని ద్వారా వచ్చిన దరఖాస్తులు తిరిగి రాకుండా సమస్యను పరిష్కరించాలని చెప్పారు. కొంతమంది ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని, వారికి సమయం పడుతుందన్న విషయాన్ని స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. దివ్యాంగులు తప్పనిసరిగా ప్రతినెలా పింఛన్ తీసుకోవాలని ,3 నెలలకు మించి పెన్షన్ తీసుకునేందుకు రాకపోతే పెన్షన్ ఆగిపోతుందని, పెన్షన్ పొందుతున్న వ్యక్తి జీవించి ఉన్నట్లు నిర్ధారణ అవసరమని, అందువల్ల తప్పనిసరిగా పెన్షన్ తీసుకోవాలని కోరారు. జిల్లా అధికారులు,ఆర్డీవోలు దరఖాస్తు పై స్పెషల్ గ్రీవెన్స్ అని రాస్తే త్వరగా పరిష్కారం చేయాలని అన్నారు. ఆర్డీవోలు కిందిస్థాయిలో తహసిల్దార్ కు సైతం అలాంటి ఆదేశాలు జారీ చేయాలని చెప్పారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జి డిఆర్ఓ వై .అశోక్ రెడ్డి, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జిల్లా అధికారులు ఈ ప్రజావాణి కి హాజరయ్యారు.

25న తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు

గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈనెల 25న మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేసేందుకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం కోరారు . శనివారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశాం నిర్వహించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ గ్రామాలలో స్పెషల్ అధికారుల పాలనతో గ్రామాలలో ఎక్కడి సమస్యలు ఎక్కడ ప్రజలను వెంటాడుతున్నాయన్నారు. గ్రామాలలో సర్పంచ్ , ఎంపీటీసీల పదవి కాలం ముగిసి సంవత్సరం గడుస్తున్నా గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడంతో గ్రామ కార్యదర్శులు కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయలేకపోతున్నారన్నారు. గ్రామాలలో సంవత్సరాల తరబడి రేషన్ కార్డ్ , పింఛన్ , ఇందిరమ్మ ఇల్లు , ఉచిత గ్యాస్ , ఉచిత విద్యుత్ కోసం పథకం కోసం ఎదురుచూస్తున్న అర్హులైన లబ్దిదారులకు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు . మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజలకు అవసరమైన సీసీ రోడ్లు , మురికి కాల్వల నిర్మాణం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్, యాస రాణి శ్రీను , వేముల లింగస్వామి, యాట యాదయ్య, కట్టాలింగస్వామి, దొండ వెంకన్న, గోసుకొండ రాములు, కల్వలపల్లి గ్రామ కార్యదర్శి వంటేపాక అయోధ్య తదితరులు ఉన్నారు.

గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రం కోసం అందరు కృషి చేయాలి

- అడిషనల్ ఎస్ పి స్పెషల్ బ్రాంచ్ రమేష్,

నవతెలంగాణ-క్లాక్‌టవర్



గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రం కోసం అందరూ కృషి చేయాలని స్పెషల్‌బ్రాంచ్ అదనపు ఎస్పీ రమేశ్ అన్నారు. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా సే నో టు డ్రగ్స్ అనే నినాదంతో 2కేరన్ ఎన్ జి కళాశాల వద్ద ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత డ్రగ్స్, గంజాయి బారిన పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు అన్నారు . డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం, పోలీస్ శాఖ చేస్తున్న కృషి లో మేము సైతం అంటూ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ సంఘాలను అభినందించారు . డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు మల్లం మహేష్, ఖమ్మంపాటి శంకర్‌మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాని గడ గడలండించి దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల ఆశయ సాధన కోసం సమాజ మార్పు కోసం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో ఐలు జిల్లా అధ్యక్షులు ఆనంతుల శంకరయ్య ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ ఎస్ ఎఫ్ ఐ, డి వై ఎఫ్ ఐ నాయకులు గుండాల నరేష్, కట్ట లింగస్వామి, నల్పరాజు సైదులు , కోట్ల అశోక్ రెడ్డి, పాలది కార్తీక్, మరుపాక కిరణ్, కావ్య, స్పందన, పోకల శశి,సైఫ్, సాయి, నవదీప్,బీమగాని గణేష్, షరీఫ్, బాలరాజు, మహేష్, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : ఎస్ ఎఫ్ఐ, డీవై ఫ్ ఐ ండల కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా అమ్మనబోలు రోడ్డు నుండి బస్ స్టాండ్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ లు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం 23సంవత్సరాల వయస్సులోనే చిరు నవ్వుతో ఉరి కంభం ఎక్కిన మహనీయులు షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు అన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి చింతపలి బయ్యన్న మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ మహమ్మారి ని అరికట్టాలి అన్నారు. యువత గంజాయి, డ్రగ్స్ వల్ల తమ జీవితాలు నాశనం చేసుకోవద్దు అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఎఫ్ ఐ మాజీ డివిజన్ కార్యదర్శి అమనగంటి గోపినాథ్, పిఎస్ఎం జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగ స్వామి, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు అల్లే పరమేష్,ప్రజా సంఘాల నాయకులు కొప్పు శ్రవణ్,అర్థం శ్రీను, అమనగంటి ఐలయ్య, దండు నాగరాజు అమనగంటి వేణు, రెడ్డి పల్లి రఘు, మరుపాక కిరణ్, దుబ్బాక అరుణ్, చింతపల్లి సుందర్, శివ, అర్జున్, శ్రీశాంత్, మనోజ్,శ్రీధర్, శంకర్,నాగేష్ పాల్గొన్నారు.

రైల్వే అండర్ పాస్ వద్ద స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పట్టణంలోని కిసాన్ నగర్ రైల్వే అండర్ పాస్ నుండి అర్బన్ కాలనీ హుస్నాబాద్ బస్వాపురం గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి వద్ద ఉన్న రైల్వే అండర్ పాస్ వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సీపీఐ పట్టణ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ జి రామలింగంకు శనివారం వినతి పత్రం అందజేసి మాట్లాడారు. అండర్పాస్ వద్ద స్పీడ్ బ్రేక్ లేకపోవడంతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. సివిల్ సప్లై వ్యవసాయ మార్కెట్ సమీపంలో ఉండడంతో భారీ వాహనాలు అతివేగంగా వచ్చి ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు. అర్బన్ కాలనీ రైల్వే విశ్రాంత భవనం వద్ద ఉన్న రోడ్డు పైన పెద్ద గుంత ఏర్పడిందని, రాకపోకలకు వాహనాలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది వెంటనే ఆ గుంతను పూడ్చి ప్రమాదాలు జరగకుండా మరమ్మత్తులు చేయవలసిందిగా కోరారు. కమిషనర్. వెంటనే సానుకూలంగా స్పందించి ఇట్టి సమస్యని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు వస్తాపుల అభిలాష్, సిపిఐ నాయకులు దాసరి లక్ష్మయ్య, చింతల పెంటయ్య, గుండెబోయిన స్వామి, బద్దం వెంకటరెడ్డి పాల్గొన్నారు.

'సీపీఐ బలోపేతానికి కృషి చేయాలి'

నవతెలంగాణ-హుజూర్ నగర్

సీపీఐ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. పార్టీ చేస్తున్న ఉద్యమాలను పోరాటాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. 24న సూర్యాపేటలో పార్టీ జనరల్ బాడీ సమావేశం ఉంటుందన్నారు. ఈ సమావేశానికి రాష్ట్రీయ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పళ్ళ వెంకటరెడ్డి బొమ్మగాని ప్రభాకర్ నెల్లగంటి సత్యం ఎమ్మెల్సీ గన్న చంద్రశేఖర్ పాల్గొంటారు ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు రాములు కంబాల శ్రీనివాస్ గుండు వెంకటేశ్వర్లు మామిడి నరసయ్య పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం గడువును పెంచాలి

నవతెలంగాణ-నాగారం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రాజీవ్ వికాసం పథకం దరఖాస్తుల గడువును ఏప్రిల్ 31 వరకు పెంచాలని టీపీసీసీ రాష్ట్ర నాయకులు పులిగిల్ల వీరమల్లు యాదవ్ అన్నారు. శనివారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాజీవ్ వికాసం పథకానికి కుల ఆదాయ సర్టిఫికెట్లను అప్లై చేయడానికి మీసేవ ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ తిరుగుతూ నిరుద్యోగులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ పథకానికి ఏప్రిల్ 5 గడవను సవరించి 31 వరకు పెంచాలని ఎమ్మార్వో ఆఫీసులో సిబ్బందిని కొత్త కంప్యూటర్లను నియమించాలని సూచించారు విజ్ఞప్తి చేశారు.

పూర్వ విద్యార్థుల చేయూత అభినందనీయం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మన ఊరు-మనబడికి పూర్వ విద్యార్థుల చేయూత అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు పిండిగ నర్సయ్య, పీఆర్‌టీయూఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మామిడి వెంకన్న అన్నారు. శనివారం మండల పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాల దోసపహాడ్ ఫ్రెండ్స్ యూత్ (మేముసైతం) సభ్యులు, కొండేటి శ్రీకాంత్ రెడ్డి, జూకూరి సతీష్ జ్ఞాపకార్థం 1వ, 2వ తరగతి విద్యార్థులకు ఐసిటి పాఠాలు బోధించుటకు. రూ.15వేల టీవీని ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నరసయ్య మాట్లాడుతూ దోసపహాడు గ్రామంలోని పూర్వ విద్యార్థులు, యువత, ఉద్యోగస్తులు, గ్రామస్తులు, పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రాయికింది వెంకటేశ్వర్లు, వై వెంకన్న, ఎస్ విప్లవ్‌కుమార్, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-సూర్యాపేట

బాల్యమిత్రుడు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇటీవల మరణించడంతో మిత్రులందరు కలిసి మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి తమ బాల్యమిత్రుడు కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వివరాల్లోకెళ్తే సూర్యాపేట లోని కోమటికుంట కు చెందిన పిట్టల యుగేందర్ గత ఆరు నెలల క్రితం రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇటీవల మరణించాడు. శనివారం దశదినకర్మ సందర్భంగా పిట్టల యుగేందర్ కుటుంబ సభ్యులకు కుడకుడ ప్రభుత్వ పాఠశాలలో 2001-2002 బ్యాచ్ 10వ తరగతికి చెందిన స్నేహితులు రూ.30 వేల సహాయాన్ని అందించి అండగా నిలిచారు. ఈ సందర్భంగా జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ మాట్లాడుతూ తమ బాల్యమిత్రుడు పిట్టల యుగేందర్ మరణం మిత్రులందరికీ ఎంతో దుఃఖాన్ని మిగిల్చిందని అన్నారు. భవిష్యత్తులో కూడా వారి కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు గంగరబోయిన యుగేందర్, నాగరాజు, హరి, కృష్ణ,శంకరాచారి, ఆలగడప లక్ష్మణ్, సతీష్,వినయ్, ఏలుగూరి కిరణ్, వెంకటాచారి, సరిత, జ్యోతి, పి శేఖర్, జావేద్, రాంబాబు, నేమనందం సైదులు, పంతంగి సాలయ్య, వెంకన్న, కనకతార, శ్రావ్య, భవాని సరిత జి పాపయ్య, మస్కుద్, జి వెంకన్న, లింగరాజు, ఎండి అప్సర్, వై సురేష్,తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ కవితా దినోత్సవం

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రపంచ కవితా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రాత్రి స్థానిక సుధా బ్యాంకు ఆడిటోరియంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ కవి, మనం వికాస వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ మాట్లాడుతూ కవిత్వం అనేది అంతరాంతర జ్యోతిస్సీ మల్లి బహిర్గతం చేయాలని, కవిత్వం అనేది నిరంతర అంతరాంతర రస జ్వలమని అన్నారు. ఈ సందర్భంగా పలువురు కవులు జి వెంకటేశ్వర్లు, ఏబిల్ శశి, షీలా అవిలేను, గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ కృష్ణ, కందుకూరి యాదగిరి, గడ్డం కృష్ణారెడ్డి, కుసుమ సిద్దారెడ్డి, కవిత, పోతుగంటి వీరాచారి తదితరులు తమ తమ కవితల్ని వినిపించారు. సూర్యాపేటలో ఏప్రిల్ నుండి ప్రతినెల కవి సమ్మేళనం నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. కవిత గానం చేసిన కవులకు ప్రశంస పత్రాలు అందజేశారు.

ప్రశాంతంగా పదోతరగతి పరీక్షలు

నవతెలంగాణ-తిరుమలగిరి

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఫాతిమా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో పదోతరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఎంఈఓ తెలిపారు. శనివారం పరీక్ష కేంద్రాలు సందర్శించి మాట్లాడారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 240 మంది విద్యార్థులకు గాను 239 విద్యార్థులు, ఫాతిమా పాఠశాలలో 198 విద్యార్థులకు గాను 198 మంది విద్యార్థులు, కృష్ణవేణి పాఠశాలలో 185 మంది విద్యార్థులకు గాను185 విద్యార్థులు. మొత్తంగా 623 మంది విద్యార్థులకు 622 విద్యార్థులు హాజరైనారని, ఒక్క విద్యార్థి గైర్హాజరైనట్లు తెలిపారు.

వయో వృద్ధుల చట్టాన్ని అమలు చేయాలి

నవతెలంగాణ-మునగాల

వయోవృద్ధులకు సంబంధించిన 2007 చట్టాన్ని ప్రభుత్వం ఖచ్చి తంగా అమలు చేయాలని సీని యర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆరె రామకృష్ణ రెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వయో వృద్ధుల హక్కులకు సంబంధించిన పోషణ మరియు సంక్షేమ చట్టం 2007 నియమావళి 2011 లోని ముఖ్యాంశాల గోడ పత్రికను ప్రతి గ్రామ పంచాయతీ కార్యాల యాలలో అంటించినట్లు చెప్పారు. 10రోజులుగా మునగాల, నడిగుడెం, మోతె, పెన్‌పహాడ్, చివ్వెంల మండలాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పోస్టర్లు అంటించినట్లు తెలిపారు. వృద్ధులు పడుతున్న ఇబ్బందులు ప్ర తి ఒక్కరూ తెల్సుకోవాలనే ఆలో చనతో సీనియర్ సిటిజన్ ఆధ్వ ర్యంలో ఈ కార్యక్రమం చేపట్టామ ని తెలిపారు. ముందుగా ఈ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నంద్ లాల్ పవార్ చేతుల మీదుగా ఆ విష్కరించారని తెలిపారు. ఈ సమావేశంలో సంఘం కార్యదర్శి గుడు గుంట్ల విద్యాసాగర్ పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణా కార్యక్రమం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ యూనివర్సిటీ, సైన్స్ కళాశాల లోని గణిత విభాగం ఎం టి టి ఎస్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమానికి నేషనల్ బోర్డ్ ఫర్ హయ్యర్ మ్యాథమెటిక్స్ ఆర్థిక సహకారం అందించింది. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అన్ని రాష్ట్రాల నుండి డిగ్రీ సెకండ్ ఇయర్ చదివే విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమం చాలా వినూత్నమైనది మా పై చదువులకు ఇది ఎంతో ఉపకరిస్తుందని వాళ్ళ మాటల్లో చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహాత్మ గాంధీ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి గారు హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో ఉన్న ప్రతి ఒక్క మానవుడికి గణితంతో అవినాభావన సంబంధం ఉన్నదని ఇక్కడ హాజరైన ప్రతి ఒక్క విద్యార్థి సమాజానికి గణితం యొక్క ప్రాముఖ్యతను వివరించాలన్నారు. ప్రొఫెసర్ సత్యనారా యణ రెడ్డి శివనాడ యూనివర్సిటీ ఢిల్లీ, ప్రొఫెసర్ సుకుమార్ ఐఐటి హైదరాబాద్, ప్రొఫెసర్ శివాజీ గణేష్ ఐఐటి ముంబాయి మెంటరుగా ఆర్ అమృత ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గణిత విభాగ అధిపతి డాక్టర్ మద్దిలేటి పసుపుల, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే ప్రేమ్ సాగర్ ఈ శిక్షణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన కోఆర్డినేటర్ డాక్టర్ జి ఉపేందర్ రెడ్డి ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఆరు రోజుల శిక్షణ కార్యక్రమానికి గణిత శాఖ బిఓఎస్ డాక్టర్ జి ఉపేందర్ రెడ్డి కోఆర్డినేటర్ గా డాక్టర్ సముద్రాల ఉపేందర్ స్థానిక కోఆర్డినేటర్ గా వ్యవహరించి ఈ శిక్షణ కార్యక్రమానికి సహకరించిన ఉపకులపతి ప్రొఫెసర్ కాజా



అల్తాఫ్ హుస్సేన్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవికి ఈ కార్యక్రమాన్ని మహాత్మా గాంధీ యూనివర్సిటీకి కేటాయించిన ప్రొఫెసర్ సత్యనారాయణ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తదనంతరం ఆరు రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క విద్యార్థికి ప్రశంస పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో గణిత విభాగ అధ్యాపకులు డాక్టర్. డి. ఐమావతి, డాక్టర్. ఎ. శ్రీనివాస్, డాక్టర్.ఎన్. కిరణ్‌కుమార్ డాక్టర్. రామచంద్రు పాల్గొన్నారు.

ముదిరాజ్ లను బీసీ-డీ గ్రూపు నుండి బీసీ-ఏ గ్రూప్ మార్చాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

ముదిరాజ్‌లను బీసీ-డీ గ్రూపు నుండి బీసీ-ఏగ్రూపులోకి మార్చా ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ కోరారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలో హైదరాబాద్ రోడ్డు లో మహాత్మ జ్యోతిరావు పూలే భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులాలలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ కులస్తులని సరైన వృత్తిలో గుర్తింపు లేదన్నారు. రాజకీయ నాయకుల చేతిలో మోసపోతూ ఓటు వేసే యంత్రాలుగామారారన్నారు..తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి అమలు కాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలలు అధికారంలో ఉండి ఏ ఒక్క హామీ కూడా సంపూర్ణంగా అమలు జరపలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ ఎంఎస్19 బీసీ-డీ గ్రూపు నుండి ముదిరాజ్ లను బిసి-ఏ గ్రూప్ కి మార్చాలని, .ప్రభుత్వం అమలు చేయబోతున్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లలో ముదిరాజ్ కులస్తులకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, రాబోయే కాలంలో ముదిరాజ్ యువత అన్ని రంగాలలో విద్య వైద్యం సామాజిక,రాజకీయ ఆర్థిక రంగాలలో వాట ఉండాలని తక్షణమే ఈ ప్రభుత్వం ముదిరాజ్ లను బిసి-డి నుండి బీసీ-ఏ మార్చాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శంకర్, గీతా ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల అవసరాలకు హితమైన పాఠ్యాంశాలు అవసరం

ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగం ఎంఎస్ఎన్ లాబొరేటరీస్ బిజినెస్ చైర్ ఆధ్వర్యంలో "ఫార్మా రంగంలో నవీన రీతులు అంశంపై ఒకరోజు జాతీయ సెమినార్ నిర్వహించారు. 'ఎం ఎస్ ఎన్ బిజినెస్ చైర్ పర్సన్ ఎం వసంత అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ నాట్కో ఫార్మా వైస్ ప్రెసిడెంట్ శైలేంద్ర దలాల్ ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా సమాజ హితమైన సిలబస్ అవసరమని గుర్తు చేశారు. అనంతరం నాట్కో ఫార్మా వైస్ ప్రెసిడెంట్ శైలేంద్ర దలాల్ " ఆవిష్కరణలు సుస్థిరత్వం, ఉత్పత్తుల సామర్థ్యం – అంశాల్లో రాబోవు తరం ఫార్మా విద్యార్థుల సాధికారత అంశంపై ప్రసంగించారు. ఎం ఎస్ ఎన్ గ్రూప్ ప్రతినిధులు డా లక్ష్మీరెడ్డి, హెచ్ఆర్ –లక్ష్మీనరసింహ మూర్తి వెబ్ బైడ్ సింథసిస్ వ్యాధుల నివారణపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా కె ప్రేమ్ సాగర్, విభాగ అధిపతి డా రూప, బి ఓ ఎస్. డా.దోమల రమేష్, డా వై ప్రశాంతి, ఆచార్య అన్నపూర్ణ, డా కళ్యాణి, డా జ్యోతి, శ్రీధర్ రావు, తిరుపతి, శంకరాచారి, అభిలాష అమరేందర్, భువన తదితరులు పాల్గొన్నారు.

యువతకు స్ఫూర్తి ప్రదాత డాక్టర్ ముస్తాక్ అహ్మద్

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణానికి చెందిన ప్రఖ్యాత చర్మ వ్యాధుల నిపుణులు డాక్టర్ ముస్తాక్ అహ్మద్ యువతకు స్ఫూర్తి ప్రదాత అని సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్ కొనియాడారు. పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లు పంపిణీ చేసేందుకు డాక్టర్ ముస్తాక్ అహ్మద్ ముందుకొచ్చారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో రంజాన్ కిట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పవిత్ర రంజాన్ మాసంలో మానవతా దృక్పథంతో పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లను అందజేసిన డాక్టర్ ముస్తాక్ అహ్మద్ సేవలు అద్వితీయమని కొనియాడారు. రంజాన్ ఉపవాస దీక్షలను ముస్లిం సోదరసోదరీమణులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని, ప్రతీ ఒక్కరిపై అల్లా అనుగ్రహం ఉండాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాసర్, నసీర్ పాల్గొన్నారు.

ఎండిన పంటలకు ఎకరానికి రూ.30 వేల పరిహారమివ్వాలి

నవతెలంగాణ-మర్రిగూడ

నీటి ఎద్దడి కారణంగా ఎండిపోయిన పంట పొలాలకు ప్రభుత్వం గుర్తించి ఎకరానికి 30 వేల నష్టపరిహారం అందించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య డిమాండ్ చేశారు.శనివారం సీపీఐ(ఎం) మండల పార్టీ బృందం మండలంలోని ఎరగండ్లపల్లి ,తిరగండ్లపల్లి గ్రామాలలో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి న సందర్భంగా ఆయన మాట్లాడారు.అదేవిధంగా మండలంలో రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ జరగలేదని,రైతు భరోసా నిధుల విడుదలలో కూడా జాప్యం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐఎం మండల నాయకులు నిలకంఠం రాములు, సల్వోజు రామలింగ చారి,రైతులు పంగ శీను,తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-దామరచర్ల

మండలంలోని అన్ని గ్రామాలలో వేసవికాలం దృష్ట్యా మంచినీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శనివారం ఎంపీడీవోకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి మాలోతు వినోద్ మాట్లాడు తూ మండలంలోని అనేక గ్రామాలలో మంచినీటి సమస్య ప్రారంభం అవుతున్నందున ఎంపీడీవో అన్ని గ్రామాల పంచాయతీ సెక్రటరీల తో సమావేశం నిర్వహించి గ్రామాలలో ఉండే బోర్లను చేతిపంపులను వెంటనే రిపేర్లు చేయించి మంచినీటి సమస్యలను తలెత్తకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దయానంద్ పాపా నాయక్ కోటిరెడ్డి, ఎర్రనాయక్, కాజా మొహిద్దీన్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

దశదినకర్మలో పాల్గొన్న రవీందర్

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన రిటైర్డ్ టీచర్ తండు బుచ్చి రాములుగౌడ్ ఇటీవల మృతిచెందగా శనివారం జరిగిన దశదిన కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ద్దైద రవీందర్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

బీఆర్‌ఎస్వీ నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-నకిరేకల్

అసెంబ్లీ ముట్టడి కి తరలి వెళ్లకుండా బీఆర్ఎస్వీ నాయకులను శనివారం నకిరేకల్‌లో ముందస్తు అరెస్టు చేశారు. ప్రభుత్వ నిరంకుశ పాలనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బి ఆర్ ఎస్ వి నాయకులు జిల్లా సంపత్ కుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వ వైఖరిని మార్చుకోకపోతే తీవ్రమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో నాయకుడు ముక్కామల శ్రీను, యాతాకుల ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

పలు కుటుంబ సభ్యులను పరామర్శించిన చిరుమర్తి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య శనివారం పలు కుటుంబాలను నార్కట్‌పల్లి మండలం బాకి గూడెం గ్రామానికి చెందిన వంగాల పాపమ్మ ఇటీవలే అనారోగ్యంతో మరణించగా ఉన్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు అదేవిధంగా బాకీగూడెం గ్రామానికి చెందిన వంగాల ఎల్లమ్మ అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించారు మరియు అదే గ్రామానికి చెందిన సామ వెంకట్ రెడ్డి ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఘనంగా సామూహిక శ్రీఅనగాష్టమి వ్రతములు

నవతెలంగాణ-మిర్యాలగూడ

రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో శనివారం సామూహిక అనగాష్టమి వ్రతం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున దత్తాత్రేయ అభిషేకంలో అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. పట్టణం పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి అనగాష్ట వ్రతంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు ప్రతాప్ ప్రధాన కార్యదర్శి నరేందర్. కోశాధికారి మట్టయ్య జానకి రాముడు, విక్రం, వాసు, అంజిబాబు, పద్మ భాగ్యలక్ష్మి, సీత, శారద పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలిలి

నవతెలంగాణ-చిట్యాల

షెడ్యూల్డ్ కులాలకు వర్తించే అన్ని సౌకర్యాలను నాయీ బ్రాహ్మణులకు వర్తింపజేసి అన్ని విధాలుగా నాయి బ్రాహ్మణులను ఆదుకోవాలని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చికిలం మెట్ల అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాయి బ్రాహ్మణ సేవా సంఘం చిట్యాల పట్టణ, మండల అధ్యక్షులు అంశాల శ్రవణ్ కుమార్ అమరోజు వెంకటేశంల ఆధ్వర్యంలో పట్టణ కమిటీ సమావేశం జరిగిన అనంతరం తహసిల్దార్ కృష్ణ నాయక్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం చిట్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి అమ రోజు శ్రీరాములు, అమ రోజు వెంకన్న, వావిళ్ళ కృష్ణయ్య, జంపాల వెంకన్న, చికిలం మెట్ల సత్తయ్య, చికిలం మెట్ల పాపయ్య చెన్నారపు నరసింహ, అమ రోజు కృష్ణ , మునుగోటి మహేష్ , అమరోజు మధుసూదన్, చికిలం మెట్ల సైదులు, వేముల మచ్చగిరి, అక్కినపల్లి సురేష్ అనీలు గిరి వెంకటయ్య శేఖర్ మహా లింగం మల్లేష్ అమరోజు సురేష్, చికిలం మెట్ల యాదయ్య , గడ్డం రాములు, కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

కృత్రిమ మేధ పై పరిశోధన పత్రాల సమర్పణ

నవతెలంగాణ-నార్సింగ్‌పల్లి

మహాత్మ జ్యోతిబాపూలే బిసి వెల్ఫేర్ డిగ్రీ కళాశాల వర్గల్ సిద్దిపేట జిల్లా వేదికగా కృత్రిమ మేధ పై జరిగిన రెండు రోజుల జాతీయ స్థాయి సెమినార్లు ఎంజియా ఇంజనీరింగ్ విద్యార్థులు పరిశోధన పత్రాలు సమర్పించారు. ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్ విభాగ విద్యార్థులు గంజి పవన్, షేక్ షరీఫ్, వేల్పుల వెంకట పవన్ కుమార్, దొడ్డి సందీప్ కృత్రిమ మేధపై పరిశోధన పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ మర్యాదపూర్వకంగా కలిసి సెమినార్ చర్చ అంశాలను వివరించారు. ఈ సందర్భంగా ఉప కులపతి ఆచార్యఖాజా అల్తాహుస్సేన్ మాట్లాడుతూ కృత్రిమ మేధాలు పరిశోధనకు వినియోగానికి మంచి అవకాశాలు ఉన్నట్లు ఇంజనీరింగ్ విద్యార్థులు వాటిపై మరింత దృష్టి సారించి మెరుగైన అవకాశాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విభాగ అధిపతి జయంతి విద్యార్థులతో ఉన్నారు.

విద్యార్థులు భయాందోళనకు గురికావొద్దు

నవతెలంగాణ- వేములపల్లి

పది పరీక్షలు రాసే విద్యార్థులు భయాందోళనలకు గురి కావద్దని వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఉదయం రావులపెంట పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందన్నారు. విద్యార్థులు మానసికంగా ధైర్యంగా ఉండి పది పరీక్షలు ప్రశాంతంగా రాయాలని కోరారు. ఆయన వెంట ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



కండ్లద్దాలు పంపిణీ

నవతెలంగాణ-చండూరు

స్థానిక మున్సిపల్ కేంద్రంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత కార్యాలయంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు కంటి పరీక్ష జరిపి కండ్లద్దాలు రాసిన వాళ్లకు స్థానిక గెస్ట్ హౌస్ (రహదారి బంగళా) దగ్గర మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ లబ్ధిదారులకు కండ్లద్దాలు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కోడి గిరిబాబు, కల్మికొండ జనార్దన్, నల్లగంటి మల్లేశం, కారింగు రామూర్తి, గండూరి జనార్దన్, భూతరాజు దశరథ, కల్లెట్ల మారయ్య, మాసకృష్ణ, ఇరిగి వెంకటేశం, ఇరిగి చరణ్, ఇరిగి శంకర్, నల్ల సత్యనారాయణ, జులూరు వెంకటేశం,రాజేంద్ర ప్రసాద్, జవిద్ , ఖాలీల్ పాల్గొన్నారు.

ఉపాధిహామీపై సోషల్ ఆడిట్ గ్రామసభ

నవతెలంగాణ-నాంపల్లి

ఉపాధి హామీ సామాజిక తనిఖీలో భాగంగా శనివారం నాంపల్లి, చిట్టంపహాడ్, నెరళ్లపల్లి, గట్లమల్లేపల్లి గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించి వారు గ్రామాలలో సేకరించిన వివరాలను గ్రామసభ ముందు ఉంచారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఆడిట్ ఎస్ ఆర్ పి సురేష్, ఏపీవో వెంకటేశం, ఎంపీ ఓ ఝాన్సీ, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, డిఆర్పీలు, సోషల్ ఆడిట్ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

నేటి నుంచి భగత్‌సింగ్ వర్ధంతి వారోత్సవాలు

నవతెలంగాణ-భువనగిరి

భారతదేశ స్వేచ్ఛ, స్వాతంత్రం కోసం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ఉరికొయ్యలను ముద్దాడిన విప్లవ వీరుడు భగత్ సింగ్ 94వ వర్ధంతి వారోత్సవాలను మార్చి 23 నుంచి 30 వరకు నిర్వహిస్తున్నట్లు ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ తెలిపారు. శనివారం వరకు జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడారు. మన దేశ భవిష్యత్తును కాపాడుకోవడం కోసం దేశంలో ఉన్న విద్యార్థులు, యువకులు విప్లవ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల పోరాట స్ఫూర్తితో దేశవ్యాప్తంగా మరో స్వతంత్ర పోరాటానికి యువతీ, యువకులు, ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశ ప్రజలందరూ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో ఈ దోపిడీ వ్యవస్థను కూల్చివేయడానికి సిద్ధపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) జిల్లా అధ్యక్షులు మారుజోడు సిద్దేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి ఎలగందుల సిద్ధులు, ఆర్. ఉదయ్ పాల్గొన్నారు.

మోటార్ పంపుసెట్ బిగింపు

నవతెలంగాణ-చండూరు

మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు అంగడిపేటలో నీటి ఎద్దడి నివారణకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎస్‌డిఎఫ్ నిధులనుండి తక్షణమే మోటార్ పంపుసెట్ మంజూరు చేశారు. శనివారం బోరుమోటారు బిగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు అనంత చంద్ర శేఖర్ గౌడ్ ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, ట్రస్మ అధ్యక్షులు కోడి శ్రీనివాసులు, మాజీ సర్పంచులు కోడి గిరిబాబు, కల్మికొండ జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ మూల్యాంకనం ప్రారంభం


డిజిటల్ పద్ధతిలో హాజరు పట్టిక

నవతెలంగాణ- మిర్యాలగూడటౌన్

ఈనెల 5వ తేదీ నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు 20వ తేదీతో ముగిసినాయి. 22వ తేదీ నుండి మూల్యాంకనం కూడా ప్రారంభం అయింది. ఈ పర్యాయం మూల్యాంక నికి హాజరయ్యా అధ్యాపకులను డిజిటల్ పద్ధతిలో హాజరు పట్టిక తయారు చేశారు. గతంలో అటెండెన్స్ రూపంలో ఉన్న హాజరు పట్టికను డిజిటల్ రూపంలో చేయటం ఇది మొదటిసారి. అధ్యాపకులు విధిగా మూల్యాంకడానికి హాజరయ్యేటట్టుగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

నాలుగు దశలో జరిగే మూల్యాంకనం వివరాలు

ఈనెల 22వ తేదీన ఇంగ్లీషు తెలుగు హిస్టరీ మాథ్స్ పొలిటికల్ సైన్స్ సంబంధించిన



సబ్జెక్టుల మూల్యాంకనం, 24వ తేదీన ఫిజిక్స్ ఎకనామిక్స్ సబ్జెక్టుల మూల్యాంకనం, 26న కెమిస్ట్రీ కామర్స్, 28వ తేదీన హిస్టరీ బోటనీ జువాలజీ మొదటి రెండవ సంవత్సర పేపర్ల మూల్యాంకనం జరగనున్నాయి. ఈ పేపలకు ముందు ఒకరోజు విషయ నిపుణులు, ఎగ్జామినర్లు హాజరు కావలసి ఉన్నది . సబ్జెక్టుల వారిగా మూల్యాంకనం ప్రారంభమైన మరుసటి రోజు స్క్రూటీ నైసర్లు హాజరు కావాలి. వివిధ సబ్జెక్టులకు జరిగే మూల్యాంకనానికి ఒకరోజు ముందుగా క్యాంపు హాజరు కావాల్సి ఉంటుంది.

అధ్యాపకులు అందరూ మూల్యాంకనానికి హాజరు కావాలి: ఇంటర్మీడియట్ విద్యాధికారి దస్రునాయక్

ఈనెల 22వ తేదీ నుండి ప్రారంభమయ్యే మూల్యాంకనానికి జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులందరూ విధిగా మూల్యాంకన శిబిరానికి హాజరుకావాలి. మూల్యాంకరానికి ఏ ఒక్కరికి కూడా మినహాయింపు లేదు. ఇంటర్ బోర్డు నిబంధనలను పాటిస్తూ మూల్యాంకనం జరుగుతుంది. ఎప్పటికప్పుడు పై అధికారులు తనిఖీ చేస్తుంటారు. మూల్యాంకనానికి హాజరై అధ్యాపకులందరికీ అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశాం.

ఏనెమీదితండా వాసికి డాక్టరేట్

నవతెలంగాణ-పెద్దవూర



నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం మారు పెద్దవూర: మండలంలోని మారుమూల గిరిజన తండా ఏనెమీది తండాకు చెందిన రమావత్ శ్రీనునాయక్ రాథోడ్ కు శనివారం గౌరవ డాక్టరేట్ అవార్డు వరించింది. రాష్ట్రంలో చిన్నచూపుకు గురవుతూ, నిరాధరణకు లోనవుతున్న నర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై తండాకు చెందిన శ్రీనునాయక్ రాథోడ్ జాతీయ స్థాయిలో ఆర్గనైజేషన్ను ఏర్పాటు చేసి గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్నాడు. ఈయన కృషి ఫలితంగా నర్సింగ్ ఉద్యోగులకు మిగతా ఉద్యోగుల మాదిరిగా ఆఫీసర్ హోదా కల్పించటంలో విశేషకృషి చేశాడు. నర్సింగ్ ఉద్యోగులకు చేసిన కృషిని గుర్తించి న్యూఢిల్లీకి చెందిన హానరరీ డాక్టరేట్ అవార్డు కౌన్సిల్ శనివారం రమావత్ శ్రీనునాయక్ రాథోడు గౌరవ డాక్టరేట్ అవార్డుతో సత్కరించింది. గౌరవ డాక్టరేట్ అవార్డు రావడంపట్ల మండల ప్రజలు తండావాసులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

పనులు కోరిన కూలీలందరికీ ఉపాధి కల్పించాలి

నవతెలంగాణ-నాంపల్లి

పనులు కోరిన కూలీలందరికీ ఉపాధి కల్పించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో నాంపల్లి గ్రామ కార్యదర్శి గంజి వెంకటేశం కి స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం పోరుబాట సర్వే సందర్భంగా గుర్తించిన సమస్యలను వినతి పత్రం ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ముఖ్యంగా ఉప్పరిగుడెం లో సిసి రోడ్లు వేయాలని, డ్రైనేజీ నిర్మించాలని, నాలుగు వరుసల రహదారి పనులు వేగవంతం చేసి ప్రయాణికులకు నాంపల్లి గ్రామ వాసులకు ఇబ్బంది లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కే.దేవయ్య, కృష్ణ, మధు, యాదయ్య, పాల్గొన్నారు.

ప్రశాంతంగా పదోతరగతి పరీక్షలు

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలంలో పదో తరగతి పరీక్షలు రెండవ రోజు హిందీ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మండలంలో నాలుగు పరీక్ష కేంద్రాలు, అందులో మండల కేద్రంలోజెడ్పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో 240, శాంతి నికేతన్ ఉన్నత పాఠశాలలో141, నాగార్జున సాగర్ లోని జెడ్పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల హిల్కాలనీ117, సెంట్ జోసఫ్ హై స్కూల్ హిల్ కాలనీలో 200 మొత్తం 698 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కావాల్సి ఉండగా పెద్దవూర జెడ్పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల లో హిందీ పరీక్ష కు ఒక విద్యార్థి ఆబ్సెంట్ అయ్యారని మండల విద్యాధి కారి తరి రాము తెలిపారు. 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరిగే పరీక్షలు నిర్వహించామని తెలిపారు.

కాన్షిరాం జయంతి కరపత్రం విడుదల

నవతెలంగాణ - చండూరు

బీసీ, ఎస్సీ, ఎస్టీ, రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన జేఏసీ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నేడు హాలియా పట్టణ కేంద్రంలో జరిగే కాన్షిరాం 91వ జయంతి సభ కార్యక్రమం కరపత్రాన్ని శనివారం పట్టణ కేంద్రంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా నాయకులు నేరెళ్ల లింగయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఇరిగి శంకర్, ప్రధాన కార్యదర్శి దామెర శ్రీశైలం, ఉపాధ్యక్షులు పొట్టిపాక సుమన్, కార్యవర్గ సభ్యులు మహేష్, గాదేపాక రాజ్ కుమార్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీ మెటీరియల్ పై వేసిన పన్ను రద్దు చేయాలి

నవ తెలంగాణ -క్లాక్ టవర్

24- 25 కేంద్ర బడ్జెట్ లో ఫ్లెక్సీ మెటీరియల్ పై వేసిన పన్ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం నల్గొండలో ఫ్లెక్సీ దుకాణాల నిర్వాహకులు షాపులను బంద్ చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఫ్లెక్సీ ప్రింటింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, చిలుకూరి జగన్నాథ్, కోశాధికారి కల్లూరు నగేష్ గౌడ్ లు మాట్లాడారు ఫ్లెక్సీ మెటీరియల్ పై వేసిన పన్నులతో దుకాణాలు నడపలేమన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఫ్లెక్సీ మెటీరియల్ పై వేసిన పన్ను రద్దు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రామగిరి వెంకన్న, తీగల రవి, బిక్రమ్ ప్రశాంత్ ,బొడ్డుపల్లి చంద్రశేఖర్, సిరాజుద్దీన్ శ్రీధర్, హరీష్ ,నరేష్ పాల్గొన్నారు .

సబ్ స్టేషన్ కోసం స్థలపరిశీలన

నవతెలంగాణ-నాంపల్లి

మండల పరిధిలోని మహమ్మదాపురం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న ఎలక్ట్రిసిటీ సబ్ స్టేషన్ కోసం స్థలాన్ని చండూరు ఆర్డీవో శ్రీదేవి శనివారం పరిశీలించారు. గ్రామంలోని సర్వేనెంబర్ ఆరులో ప్రభుత్వ భూమిని పరిశీలించి ఎకరం స్థలాన్ని సబ్ స్టేషన్ నిర్మాణానికి పూర్తి నివేదికను అందించాలని తహసిల్దార్ ను ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేవా సింగ్ పాల్గొన్నారు.

చేతిరాతతో మంచి మార్కులు సాధించవచ్చు

నవతెలంగాణ-మిర్యాలగూడ

చేతిరాతతో మంచి మార్కులు సాధించవచ్చని ప్రముఖ చేతిరాత నిపుణులు గుర్రం శ్రీహరి అన్నారు. శనివారం స్థానిక సెయింట్ జాన్స్ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు చేతిరాతపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అలుగుబెల్లి శిరీష ప్రిన్సిపాల్ అలుగుబెల్లి శ్రీనివాసరెడ్డి ట్రైనర్స్ జి అవర్ణ, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మున్సిపల్ పట్టణ కేంద్రంలో ప్రాథమిక సహకార సంఘం సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో వార్షిక బడ్జెట్ ప్రణాళికను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి చదివి వినిపించారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతుల కొరకు నిరంతరం పోచంపల్లి వ్యవసాయ సహకార సంఘం కృషి చేస్తుందని, ఉమ్మడి జిల్లాలోనే పోచంపల్లి సహకార సంఘం ముందుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి,భువనగిరి డైరెక్టర్ కుక్క ధనయ్య డైరెక్టర్లు మద్ది చంద్రారెడ్డి, నల్ల కృష్ణమ్మ రామసాని చంద్రశేఖర్ రెడ్డి, సిద్దిసాని రాజా మల్లేష్, ఉందాటి మల్లేష్, మైల గణేష్, ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, కూసుకుంట్ల అలివేలు మంగ, ఎడ్ల సహదేవ్ పాల్గొన్నారు.

ఘనంగా శాలివాహన జయంతి వేడుకలు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని శాలివాహన విగ్రహానికి శాలివాహన ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దొమ్మాటి సైదులు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్, బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంబయ్య, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పాల్గొన్నారు.